www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 7 | బుధవారం, 27 మే, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 7 | WEDNESDAY, MAY 27, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

- డికెకు పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం
- సిద్దరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?



2



## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

- డీజీపీ ఎదుట పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, నరహరితో పాటు ఆయన భార్య లొంగుబాటు
- దేశంలో మొత్తం 47మంది మావోయిస్టులే ఉన్నారు
- వారిలో రాష్ట్రానికి చెందిన ముపాళ్ల లక్ష్మణ్ రావు, జోడే రత్నాబాయి, వార్తశేఖర్..
- వారందరూ లొంగిపోవాలని డిజిపి పిలుపు
- లొంగిపోయిన వారి సంక్షేమం, ఉపాధిపై ప్రభుత్వం కట్టుబడి ఉంది: డీజీపీ సివి ఆనంద్
- ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటం కష్టం: నరహరి

హైదరాబాద్:, (వార్త వేదిక సూర్య)-మే 26:

మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, బీహార్‌జార్ఖండ్ స్పెషల్ ఏరి యా కార్యదర్శి పసునూరి నరహరి అలియాస్ వి శ్వనాథ్‌తో పాటు ఆయన భార్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మేదర దానమ్మ అలియాస్ లత మంగళవారం డిజిపి ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా డిజిపి సివి.ఆనంద్ మాట్లాడుతూ దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమం మారుతూ వస్తుందని, ప్రస్తుతం పూర్తిగా కనుమరుగయ్యిందని చెప్పారు. లొంగిపోయిన నరహరి ఆయన భార్య పది రోజులకు పైగా తమ అదుపులో ఉన్నారని, లొంగిపోయినప్పుడు మలేరియా, డెంగ్యూ జ్వరంతో బాధపడుతుండటంతో పోలీస్ శాఖ వైద్యం అందించిందని డిజిపి తెలియజేశారు. ప్రజల భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న మిగతా 2లో..


## ఇందిరమ్మ బీమాకు ఇంటింటి సర్వే

- ప్రతిఇల్లు కవర్ అయేలా సమగ్ర ఇంటింటి డేటా సేకరణ
- ఎవరైనా మిగిలితే ప్రత్యేక శిబిరాలు
- బీమా పథకానికి ప్రత్యేక లోగో ఆవిష్కరణ
- సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి లోగో స్టిక్కర్లు
- కేబినెట్ సబ్ కమిటీ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, దుద్దిళ్ల, పొంగులేటి తదితరులు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 26:

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడం తో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన ' ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధి కారులను ఆదేశించింది. మంగళవారం సచివాల యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగిం ది. ఉన్నత స్థాయి సవిక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్ప టివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళి క' కార్యక్రమాల ప్రగతిని సవిక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చిం చారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహి ళా 'శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సా హం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాప నలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో మిగతా 2లో..



## యుద్ధం మళ్లీ మొదలైంది?

- ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన అమెరికా..
- బందర్ అబ్బాస్ పోర్టు, ఇతర ప్రాంతాల్లో బాంబులు
- ఆత్మరక్షణ కోసమే ముందస్తు దాడులు
- అమెరికా క్షిపణి నిల్వ, ప్రయోగ కేంద్రాలు,
- సీమైన్స్ పెట్టే బోట్లు ధ్వంసం చేశామని వెల్లడి
- ప్రతిదాడులకు దిగుతున్నట్టు ఐఆర్‌జీసీ ప్రకటన
- అమెరికా ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ కూల్చివేత!
- పశ్చిమాసియాలో స్థావరాలపై ఊహించని స్థాయిలో దాడులు చేస్తామని హెచ్చరిక
- అమెరికా స్థావరాలకు ఏమాత్రం రక్షణ ఉండదు: మొజ్తాబా ఖమేనీ
- ఒమన్ తీరంలో చమురు నౌకలో పేలుళ్లు
- ఖతార్ వేదికగా ఇరాన్-అమెరికా పరోక్ష చర్చలు
- మళ్లీ చమురు ధరలు పైకి.. స్టాక్ మార్కెట్లు డౌన్
- యురేనియం ఇస్తారా.. నాశనం చేస్తారా: ట్రంప్

దుబాయ్/వాషింగ్టన్/న్యూఢిల్లీ, మే26: పశ్చిమాసియాలో యుద్ధం మళ్లీ మొదలైంది. శాంతి ఒప్పందం కుదిరి, పరిస్థితులు చక్కబడ తాయన్న ఆశలు నెలకొన్న సమయంలో పరి స్థితి తిరిగి మొదటికి వచ్చింది. మంగళవారం తెల్లవారుజామున ఇరాన్‌లోని కీలక లక్ష్యాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభిం చాయి. ఇరాన్ దక్షిణ ప్రాంతంలోని క్షిపణుల నిల్వ, ప్రయోగ కేంద్రాలు, తీర ప్రాంతం వెం ట మోహరించి ఉన్న 'సముద్రపు మందుపాత రలు (సీమైన్స్)' పెట్టే నౌకలు, బోట్లు లక్ష్యంగా విమానాలతో బాంబులు కురిపించాయి. ముం దుజాగ్రత్త చర్యగా ఆత్మరక్షణ కోసం, ఇరాన్ దళాల నుంచి తమకు మిగతా 2లో..

**రూ.2 లక్షలు లంచం..**

## తహశీల్దార్ అరెస్టు

- ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన శామీర్‌పేట తహసీల్దార్ సుచరిత
- నాలా కన్వర్షన్‌కు రూ.30లక్షలు డిమాండ్
- తొలి విడత కింద రూ.2 లక్షలు తన వ్యక్తిగత వాహనం డ్రైవరు ద్వారా తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ
- ఇదే కేసులో కీసర ఆర్‌డీఓను ప్రశ్నిస్తున్న అధికారులు



శామీర్‌పేట, (వార్త వేదిక సూర్య)-మే 26:

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని శామీర్ పేట తహస్దీలార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సుచరిత ఏసీబీ వలలో చిక్కారు. రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబ డ్డారు. 30 ఎకరాల భూమి నాలా కన్వర్షన్‌కు సంబంధించిన ఫైలును ఆమోదించటానికి.. ఎకరానికి రూ.లక్ష చొప్పున రూ.30 లక్షలు సుచరిత డిమాండ్ చేశారని ఏసీబీకి ఫిర్యాదు అందింది. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు ట్రాప్ ఏర్పాటు చేశారు. సుచరిత తన ప్రైవేటు కారు డ్రైవర్ నగేష్ ద్వారా మొదటి వాయిదా కింద రూ.2 లక్షలు తీసుకుంటున్న క్రమంలో మంగళవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని వారి ద్దరినీ అరెస్టు చేశారు. రంగారెడ్డి ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ ఈ కేసుకు సంబంధించిన వి వరాలు వెల్లడించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ ప్రాంతంలోని ఒక రైతు తన వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ చేయిం చడానికి ఒక కన్సల్టెంట్ మిగతా 2లో..

## తెలంగాణలో అవినీతి రాజ్యం

- అడ్డంగా దోచుకుంటున్న కాంగ్రెస్
- శంషాబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్
- సింగరేణిలో కోట్ల రూపాయాల బొగ్గు మాయం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు సంచలన ఆరోపణలు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 26:

తెలంగాణలో అవినీతి రాజ్యం నడుస్తోం దని బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. భూములు ఆక్ర మణలు, రెవెన్యూలో వేలకోట్ల స్కామ్‌లు, సింగరేణిలో బొగ్గు స్మకమా''లు జరుగుతు న్నాయని అన్నారు. అడ్డంగా దోచుకుంటు న్నారని కాంగ్రెస్‌పై ఆయన విరుచుకు పడ్డారు. శంషాబాద్ సమీపంలోని 180 ఎక రాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నిహి తుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్య వహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వో ను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహా రానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా? కలెక్టర్ ఉన్నాడా? అం టూ హరీష్‌రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతు న్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా విన కుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరిం చారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్య లు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని మిగతా 2లో..



## ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

- అన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

2 లో..



## హైదరాబాద్‌లో మరో జీసీసీ

- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 26:

హైదరాబాద్‌లో మరో ప్రపంచ సామర్థ్య కేంద్రం (జీసీసీ) ఏర్పాటు కానుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్ల డించారు. న్యూయార్క్‌లోని ట్యారిటౌన్ కేం ద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బయో టెక్ దిగ్గజం రీజెనరాన్ మిగతా 2లో..

### పది రోజుల్లో కల్లాలలో ధాన్యం కొనుగోలు
## ప్రక్రియ పూర్తిచేయాలి

- ధాన్యం కోనుగోలులో లారీల కొరత, హమాలీల ఇబ్బందులను త్వరితగతిన అదిగమించాలి
- హమాలీలకు ప్రభుత్వం ఇచ్చే కూలీకి అదనంగా 10,20,000 సొంతంగా చెల్లిస్తానని హామీ
- మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన ధాన్యం దిగుబడికి ఆ ధాన్యం నిలువ చేసే సామర్థ్యానికి మద్య వ్యత్యాసంపై ఆరా
- గోదాముల నిర్మాణాలకు అంచనాలు రూపొందించాలి
- ధాన్యం కోనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశంలో రాజ్ గోపాల్‌రెడ్డి



మునుగోడు, (వార్త వేదిక సూర్య)-మే26:

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏసంగి పంట దాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఎలా కొనసాగుతోంది, ప్రస్తుతం ఏఏ మం డలాలలో ఎంత దాన్యం కొనుగోలు చే శాం, కల్లాలలో ఎంత దాన్యం ఉంది, దిగు బడికి తగిన నిలువ సామర్థ్యం ఆయా మం డలాలలో ఉందా లేదా..? నిలువ సామ ర్థ్యం లేని మండలాలకకు చెందిన దాన్యం ఎటు తరలిస్తున్నారు, హమాలీల కొరత, లారీల కొరత ఎంత మేరకు ఉంది కొనుగోల్లు వేగవంతం చేయడానికి క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కార మార్గాలు శాశ్వత పరిష్కారాల మార్గాలు ఏమున్నాయనే ఇ త్యాది అంశాలకు సంబందించి మంగళ వారం మునుగోడులోని అదికారిక ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో నల్గొండ, యాదాద్రి జిల్లాల అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి. నల్గొండ జిల్లా పరిదిలోని మునుగోడు, మిగతా 2లో..

### యూరియా సరఫరాలో
## కేంద్రం విఫలం

- యుద్ధ ప్రభావంతోనూ సరఫరాలో అంతరాయం
- రైతులు పంట వ్యర్థాలను తగులబెట్టవద్దు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 26:



యరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరో మారు ఆరోపించారు. యుద్ధ ప్రభావంతో యరియా సరఫరాలో అంతరాయం ఏర్పడిం దని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే కే ంద్రాన్ని పలుమార్లు కోరినా సరఫరా సమస్య కొనసాగుతోందన్నారు. యరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుంద ని చెప్పారు. ఇకపోతే రైతులు పంట వ్యర్థాల ను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. పంట వ్యర్థా లను తగలబెట్టడం రైతుల భవిష్యత్తుకే ప్రమా దమని ఆయన హెచ్చరించారు. పంట అవశే షాలను కాల్చడం వల్ల భూసారం పూర్తిగా దె బ్బతింటుందని, నేలలోని పోషకాలు తగ్గిపో వడంతో యరియా, పురుగుమందుల ప్రభా వం కూడా తగ్గిపోతుందని మంత్రి తెలిపారు. అందువల్ల పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని రైతులకు సూచిం చారు. రైతులకు సబ్సిడీపై మిగతా 2లో..

సంపుటి: 2 సంచిక: 7 వార్త వేదిక సూర్య
బుధవారం, 27 మే, 2026

## రూ.2 లక్షలు లంచం.. తహసీల్దార్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా తహసీల్దార్ సుచరితను కలిశారని తెలిపారు. ఆమె రూ.30 లక్షలు డిమాండ్ చేయటంతో రైతు ఏసీబీలో ఫిర్యాదు చేశారన్నారు. ఈ క్రమంలో సుచరితను అరెస్టు చేయటంతోపాటు శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలోని భూ అనుమతులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నామన్నారు. అవినీతి వ్యవహారంలో మరెవరిదైనా పాత్ర ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నామని, కీసర ఆర్‌డీఓ రాజేష్‌తో పాటు పలువురు సిబ్బందిని ప్రశ్నిస్తున్నామని తెలిపారు. కాగా, ఇదే శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసిన ఎమ్మార్వో సత్యనారాయణ 2024లో రూ.2 లక్షల లంచం తీసుకుంటూ తన డ్రైవర్‌తోసహా ఏసీబీకి చిక్కటం అప్పట్లో సంచలనం సృష్టించింది. తాజాగా మరోసారి అదే కార్యాలయంలో ఏసీబీ దాడులు జరగడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## రూ.10వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సర్వేయర్

జోగులాంబ గద్వాల, (వార్త వేదిక సూర్య)-మే 26: ఎసిబి వలలో మరో అవినీతి చేప చిక్కింది. భూముల సర్వే చేయడానికి ఫిర్యాదుదారుడి నుంచి లంచం తీసుకుంటూ జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల సర్వేయర్ బ్రహ్మయ్య అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. తన భూమిని సర్వే చేయాల్సిందిగా మండల సర్వేయర్ బ్రహ్మయ్యను బాధితుడు ఆశ్రయించగా రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో పక్కా వ్యూహం మేరకు పట్టుకున్నారు. నిందితుడి నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, ఆయనపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కోర్టుకు తరలించనున్నారు. అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని అధికారులు హెచ్చరించారు.

## పది రోజుల్లో కల్లాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చండూరు, ఘట్టుప్పల్ , నాంపల్లి, మర్రిగూడ మండలాలలో గత సంవత్సరంలో మొత్తం 2,85,560 క్వింటాళ్ల సేకరణ జరగగా ..ఈ సంవత్సరం 4,20,430 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటికే 3,52,300 క్వింటాళ్ల దాన్యం కొనుగోళ్లు జరగగా ఇంకా కల్లాలలో 68130 క్వింటాళ్ల దాన్యం ఉన్నది...యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్, నారాయణ్ పూర్ మండలాలలో గత సంవత్సరం కంటే ఈసారి రెండింతలు ఎక్కువ దిగుబడి వచ్చింది... ఇప్పటివరకు 2,36,215 క్వింటాళ్లు సేకరించగా ఇంకా సేకరించాల్సి ఉంది.. అనుకున్న దాని కంటే ఎక్కువ రెట్లు దాన్యం దిగుబడి పెరగడానికి తోడు హమాలీలు, లారీల కొరతతో పాటు ఈ ప్రాంతంలోని కొన్ని మిల్లులు బ్లాక్ లిస్టులో ఉండడం, నిలువ సామర్థ్యం ఉన్న గోదాములు లేకపోవడంతో కొనుగోళ్లలో జాప్యం జరుతుందని అధికారులు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

### హమాలీలకు తక్షణ సహాయంగా 10,20,000 రూపాయలు చెల్లిస్తా

చౌటుప్పల్ మే 26 వార్తా వేదిక సూర్య

హమాలీలలకు ప్రభుత్వం చెల్లించే కూలీకి అదనంగా ఇంకొంత తాను చెల్లిస్తానని అధికారులకు హామీ ఇచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హమాలీలకు చెల్లించే 10,20,000 రూపాయలు తాను సొంతంగా చెల్లిస్తానని అధికారులకు మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి మండలంలో గోదాములను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.. మునుగోడు లో 2 లక్షలు, నాంపల్లి లో 1 లక్ష, నారాయణ్ పూర్ లో 2 లక్షలు, చౌటుప్పల్ లో 4 లక్షల క్వింటాళ్ల చొప్పున 9 లక్షల క్వింటాళ్ల దాన్యం నిలువ చేసే గోదాముల నిర్మాణాలకు అంచనాలు రూపొందించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. అదేవిదంగా ఇక్కడ పండిన దాన్యాన్ని ఇక్కడి గోదాముల్లోనే నిలువచేసుకునే విదంగా చూడాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు కలుగకుండా మండలం యూనిట్ గా తీసుకుని పంటలు దిగుబడిని అంచనా వేసి ముందస్తుగా చర్యలు తీసుకునే విదంగా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో నల్గొండ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, శ్రీనివాస్, డీఆర్డీఓ నల్గొండ శేఖర్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, యాదాద్రి డీసీఓ, నల్గొండ ఇన్ చార్జి డీసీఓ, సివిల్ సప్లై అధికారులు , అన్ని మండలాల ఎమ్మార్వోలు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు...

## గవర్నర్‌ను కలిసిన టీఆరఎస్ అధినేత కవిత

### వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని వినతి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 26: ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరినట్లు తెలంగాణ రక్షణ సేన (టీఆరఎస్) అధ్యక్షురాలు కవిత తెలిపారు. లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన అనంతరం విడియాతో ఆమె మాట్లాడారు. వెలుగుమట్లతో పాటు వికారాబాద్ జిల్లా కద్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి గవర్నర్‌ను కలిశామని చెప్పారు.వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరామన్నారు. కద్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి ఆరుగురు మృతి

భువనేశ్వర్, (వార్త వేదిక సూర్య)-మే 26: ఒడిశాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కళహండి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగిన ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. ఊపిరాడకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కళహండి జిల్లాలోని గౌడ కర్లాంకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో సెంట్రింగ్ తీయడానికి మేస్త్రి దిగాడు.సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి సెంట్రింగ్ తీస్తున్న సమయంలో అది కూలిపోయింది. దీంతో మేస్త్రి అందులో చిక్కుకుపోయాడు. మేస్త్రిని కాపాడేందుకు మరో ఐదుగురు సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగారు. లోపలికి దిగిన ఆ ఐదుగురు కూడా ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు.

# ఇందిరమ్మ బీమాకు ఇంటింటి సర్వే

(మొదటి పేజీ తరువాయి)



పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురు దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

చర్యలతో స్వచ్ఛందంగా మావోయిస్టులు లొంగిపోయారన్నారు. దేశంలో మొత్తం 47 మంది మావోయిస్టులు ఉన్నారని, వారిలో రాష్ట్రానికి చెందిన ముప్పాళ్ల లక్ష్మణ్ రావు, జోడే రత్నాబాయి, వార్తశేఖర్‌లు మాత్రమే ఉన్నారని వారందరూ లొంగిపోవాలని డిజిపి పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారి సంక్షేమం, ఉపాధి అంశాలపై ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా స్కిల్ సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు గౌరవమయిన జీవితం అందించేందుకు పోలీస్, ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి భద్రత తమ బాధ్యతని పేర్కొన్నారు. లొంగిపోయిన వారిపై నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని, ప్రతి నెలా రివ్యూ మీటింగ్, రెండు నెలలకు ఒక సారి సందర్శన, ఆరు నెలలకు ఒకసారి వారికి కల్పించే ఉపాధిపై సమీక్షలు నిర్వహిస్తామన్నారు. Also Read – శాంతి చర్చల వేళ..బాంబుల మోత జిల్లాల పర్యటనలకు వెళ్లినప్పుడు తను సైతం లొంగిపోయిన మావోయిస్టులను కలిసి వారి స్థితిగతులను సమీక్షిస్తానని తెలిపారు. మావోయిస్టులు లొంగుబాటుతో అడవుల్లో ఉన్న ఆయుధాల డంపులపై వేట కొనసాగుతోందని డిజిపి చెప్పుకొచ్చారు. గణపతి ఎక్కడ ఉన్నారో సమాచారం ఉందా అని అడిగిన ప్రశ్నకు ఆయన ప్రధాన అనుచరుడు అయిన నరహరికే గణపతి గురించి సమాచారం లేదని, దేశంలో ఎక్కడో అజ్ఞాతంలో ఉన్నారని తెలిపారు. విదేశాల్లో తలదాచుకున్నారంటూ వచ్చే వార్తలను డిజిపి కొట్టిపారేశారు. గత అనుభావాలను దృష్టిలో ఉంచుకుని ఎస్ఐబి, గ్రేహౌండ్స్‌ను రద్దు చేసే ప్రసక్తే లేదని, వారి సంఖ్యను మాత్రం తగ్గిస్తామని డిజిపి స్పష్టం చేశారు. లొంగిపోయిన మావోయిస్టు నరహరికి రూ. 25 లక్షలు, ఆయన భార్య దానమ్మకు రూ.20 లక్షల రివార్డు బహుమతి చెక్కును డిజిపి అందచేశారు. వారికి అవసరమయిన పునారావాసం కార్యక్రమాలు త్వరగా అందిస్తామని డిజిపి తెలిపారు.

### ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటం కష్టం: నరహరి

ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటం కష్టమని లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రస్తుతం కష్టకాలంలో ఉందని, దండకారణ్యం, జార్ఖండ్, తెలంగాణ, ఇతర ప్రాంతాల్లో తీవ్రమయిన నష్టాన్ని చవి చూసిందన్నారు. ఈ పరిస్థితుల్లో సాయుధ పోరాటం కష్టతరమని, లొంగుబాటు నిర్ణయంపై జార్ఖండ్‌లోని పోలిట్ బ్యూరో సభ్యుడు మిస్రి బెస్రాతో చర్చించామని, ఆయన అనుమతితోనే లొంగిపోయామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, సాయుధ పోరాటంలో ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేని కారణంగా మావోయిస్టు అగ్ర నాయకులు గణపతి, మిస్రి బెస్రాలతో పాటు ఇతర నాయకులు కూడా లొంగిపోవాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల హక్కుల సాధన చట్టపరంగానే జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు.

### తుపాకులు, రాకెట్ల తయారీలో నైపుణ్యత

కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి హనుమకొండ జిల్లా, ఖాజీపేట మండలం, సోమిడి గ్రామం. డిగ్రీ చదువుతున్న సమయంలోనే రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ బావజాలానికి ఆకర్షితుడయ్యాడు. అజ్ఞాతంలోకి వెళ్లిన తరువాత నరహరి వివిధ హోదాల్లో పనిచేశాడు. ముఖ్యంగా పార్టీ అవసరమయిన తుపాకులు, రాకెట్లు, మోర్టార్లు, రాకెట్ ప్రేరిత గేనేడ్లు, బాడీట్రాప్స్ తయారీలో నైపుణ్యత సాధించాడు. పార్టీలో ఉన్నత స్థాయిల్లో పనిచేస్తూ సాంకేతిక, సంస్థాగత బాధ్యతను ఏకకాలంలో నిర్వర్తిస్తూనే, ఆయుధాల ఉత్పత్తి, మరమ్మత్తు, నిర్వహణకు సంబంధించి మావోయిస్టు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేవాడు. నరహరి 1982లో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పులి అంజయ్య ప్రభావంతో చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో సుక్మా జిల్లాలో పనిచేస్తున్న కుంట దళంలో చేరాడు. తరువాత 1986 కమాండర్‌గా, హైదరాబాద్ ఆర్గనైజర్‌గా, 1990 నుంచి 1997 వరకుఆయుధాల సరఫరా బృందంలో పనిచేశాడు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా 2006లో పదోన్నతి పొంది బీహార్‌జార్ఖండ్ ప్రత్యేక ప్రాంతీయ కమిటీలో 2010 వరకు పనిచేశాడు. తూర్పు ప్రాంతీయ బ్యూరో నియంత్రణలో 2017లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యుడిగా నియమితులయ్యాడు. జార్ఖండ్‌లోని కొల్హన్ ప్రాంతంలో పనిచేస్తూ 2018 నుంచి 2022 వరకు రాష్ట్ర సైనిక కమిషన్ ఇన్‌చార్జ్‌గా, 2022 నుంచి 2025 వరకు సాంకేతిక విభాగ బృందానికి ఇన్‌చార్జ్‌గా పనిచేశాడు. ప్రస్తుతం బీహార్‌జార్ఖండ్ ప్రత్యేక ప్రాంతీయ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో అజ్ఞాతం..తెలంగాణలో జనజీవితం నరహరి భార్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మేదరి దానమ్మ అలియాస్ లత ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, దాచేపల్లి మండలం, గామాలపాడు గ్రామం. దానమ్మ 1986 నుంచి 1988 వరకు దాచేపల్లి ప్రాంతంలో ఆర్గనైజర్‌గా పనిచేస్తున్న సమయంలో నరహరిని వివాహం చేసుకుంది. పార్టీలో డెన్ కీపర్‌గా, యూనిట్ ఇంచార్జ్‌గా, డిసిఎంగా పనిచేసింది. వివిధ హోదాల్లో పచేసిన దానమ్మ ప్రస్తుతం బీహార్‌జార్ఖండ్ ప్రత్యేక ప్రాంతాయ కమిటీ సాంకేతి విభాగం బృందంలో పచేస్తూ తాజాగా రాష్ట్ర పోలీసుల ఎదుట భర్త నరహరితో పాటు లొంగిపోయింది.

# ఖనిజాల తవ్వకం, శుద్ధిపై కీలక ఒప్పందం

న్యూఢిల్లీ, మే26: కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి సరఫరాలను సురక్షితం చేసే ఫ్రేమ్‌వర్క్‌కు సంబంధించిన ఒప్పందంపై భారత్‌ అమెరికాలు సంతకాలు చేశాయి. మంగళవారం న్యూఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రల సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా అమెరికా‌ భారత్‌ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఇది చాలా సమయోచితమైన ? కీలకమైన విషయం అని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో సమక్షంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.ఈ ఒప్పందం పటిష్టమైన, వైవిధ్యభరితమైన సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుందని, ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కీలక ఖనిజాలు, అరుదైన మలకాల్ని తవ్వి తీయడానికి, వాటి నిర్వహణకు కీలకమని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. ఎన్నో సవాళ్లు, అదే సమయంలో ఎన్నో అవకాశాలు ఉన్న ఈ ప్రపంచంలో భారత్ ? అమెరికాల మధ్య ఉన్న సహకారం ఎంత సన్నిహితంగా ఉందో చెప్పడానికి ఇది మరో నిదర్శనం అని ఆయన అన్నారు. ఇక మార్కో మాట్లాడుతూ.. రూబియో అమెరికా ? భారతదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం.. అది ఇరు దేశాల జాతీయ ప్రయోజనాలకు ముఖ్యమైనదని ఆయన అన్నారు. మన ఆవిష్కరణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన కీలక ఖనిజాలు, సరఫరా గొలుసులకు ఇది దీర్ఘకాలిక విశ్వసనీయతనిస్తుంది. ఈ ఒప్పందంలో ఇరు దేశాలు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్నాయి. క్రిటికల్ మినరల్స్ ఫోరమ్‌లో ఫిబ్రవరి 4వ తేదీన భారత్ చేరినప్పుడే ఈ ఒప్పందానికి పునాది పడిందది' అని రూబియో తెలిపారు.

# యుద్ధం మళ్లీ మొదలైంది ?

(మొదటి పేజీ తరువాయి)

పొంచి ఉన్న ముప్పు నుంచి రక్షించుకునేందుకు ఈ దాడులు చేపట్టామని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. కాల్పుల విరమణ కొనసాగుతున్నా తమకు ముప్పు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడితే దాడులు చేస్తామని సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధి వద్ద ఉన్న ఇరాన్ రేవు పట్టణం బందర్ అబ్బాస్‌పై దాడులు చేశామని తెలిపారు. మరోవైపు ఇరాన్ కూడా ప్రతిదాడులు ప్రారంభించింది. తమ గగనతలం వైపు వస్తున్న అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు, డ్రోన్లపై కాల్పులు జరిపామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్(ఐఆర్‌జీసీ) మంగళవారం ప్రకటించింది. అమెరికాకు చెందిన ఖరీదైన ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను కూల్చివేశామని, ఎఫ్-35 ఫైటర్, ఆర్‌క్యూ-4 డ్రోన్‌పైనా కాల్పులు జరిపామని తెలిపింది. అమెరికా కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడితే.. అందుకు దీటుగా ప్రతిస్పందించే హక్కు తమకు ఉందని పేర్కొంది. అమెరికా సైనిక చర్యను తిరిగి ప్రారంభిస్తే.. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలు, బలగాలపై ఊహించని రీతిలో దాడులకు దిగుతామని హెచ్చరించింది. శాంతి ఒప్పందం వైపు అడుగులు పడుతున్నాయన్న ప్రచారంతో కాస్త తగ్గిన చమురు ధరలకు.. ఇరాన్‌పై అమెరికా దాడులతో మళ్లీ రెక్కలు వచ్చాయి. మంగళవారం ఒక్కరోజే ఐదు శాతం మేర ధరలు పెరిగాయి. యుద్ధ భయాలతో భారత్ సహా పలు దేశాల్లోని స్టాక్ మార్కెట్లు నష్టపోయాయి.

### ఖతార్‌లో పరోక్ష చర్చలు

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి కోసం ఖతార్ మధ్యవర్తిత్వంతో ఆ దేశ రాజధాని దోహాలో అమెరికా-ఇరాన్ పరోక్ష చర్చలు ప్రారంభమయ్యాయి. ఇరాన్ తరఫున చర్చలకు నేతృత్వం వహిస్తున్న పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బఘర్ ఘలీబఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలతో ఖతార్ ప్రధాన మంత్రి షేక్ మహమ్మద్ జస్సిమ్ అల్ థానీ చర్చలు జరుపుతున్నారు. ఆ వివరాలను అమెరికా ప్రతినిధులకు వివరిస్తూ.. వారి డిమాండ్లు, సూచనలను ఇరాన్ ప్రతినిధులకు చేరవేస్తున్నారు. ఈ చర్చలకు సంబంధించిన ముసాయిదాపై ఇప్పటికే ఇరువైపులా సానుకూలత వచ్చిందని, దాని ప్రకారం మరో 60 రోజులు కాల్పుల విరమణ పొడిగింపు, హోర్ముజ్ తెరవడం వంటి అంశాలు ఉన్నాయని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బగాయి ఇంతకుముందే వెల్లడించారు. ఇరాన్ అణుకార్యక్రమంపై చర్యలు తర్వాతి దశలో ఉంటాయని చెప్పారు.

### అమెరికా స్థావరాలకు రక్షణ ఉండదు

అమెరికా మళ్లీ దాడులు చేపట్టడంపై ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దీన్ని ఏమాత్రం సహించబోమని, దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన పేరిట రాతపూర్వకంగా విడుదలైన ప్రకటనను ఇరాన్ మీడియా ప్రసారం చేసింది. పశ్చిమాసియాలో అమెరికా పట్టు సడలిపోయినట్టేనని, ఇకపై వారి స్థావరాలకు ఏ మాత్రం రక్షణ ఉండదని మొజ్తాబా ఖమేనీ అందులో హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయెల్‌లను నాశనం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం హోర్ముజ్ జలసంధిలో ఒమన్ తీరానికి సమీపంలో ఒక చమురు ట్యాంకర్ నౌకలో పేలుళ్లు జరిగాయి. గుర్తుతెలియని వస్తువు ఢీకొనడంతో నౌక వెనుక భాగంలో పేలుళ్లు జరిగాయని, సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని ఆ ప్రాంతంలో నౌకా రవాణాను పర్యవేక్షించే యూకే మారీటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ప్రకటించింది. నౌక నుంచి చమురు లీకవుతున్నట్టు గుర్తించామని తెలిపింది. అయితే ఈ దాడికి కారణమేమిటన్నది తెలియరాలేదని పేర్కొంది.

### యురేనియం అప్పగిస్తారా.. నాశనం చేస్తారా: ట్రంప్

ఇరాన్-అమెరికా మధ్య శాంతి చర్చల్లో.. ఇరాన్ అణు కార్యక్రమం వదులుకోవడం, శుద్ధి చేసిన యురేనియాన్ని అప్పగించడంపై పీటముడి పడిన సంగతి తెలిసిందే. దీనిపై ట్రంప్ తాజాగా మరో అల్టిమేటం జారీ చేశారు. ''ఇరాన్ శుద్ధి చేసిన యురేనియాన్ని నిర్వీర్యం చేయడం కోసం వెంటనే అమెరికాకు అప్పగించాలి. లేదా అంతర్జాతీయ అణుశక్తి సంస్థ లేదా దాని సమాన స్థాయి సంస్థ ఇరాన్‌తో సమన్వయం చేసుకుని ఒక ఆమోద యోగ్యమైన ప్రదేశంలో ఆ యురేనియాన్ని నాశనం చేయాలి'' అని ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. ఇరాన్‌తో చర్చలు సానుకూల దిశగా సాగుతున్నాయని పేర్కొన్నారు. అయితే అది అందరికీ ఒక గొప్ప ఒప్పందం అవుతుందని, లేకుంటే ఒప్పందమేదీ ఉండబోదని స్పష్టం చేశారు. ఒకవేళ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణలో అవినీతి రాజ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆం దోళన వ్యక్తం చేశారు. టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించా లని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో ' సింగరేణి బచా వో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయా లని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపా యిల అవినీతి జరుగుతోందంటూ ఈ సంద ర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. అయినప్పటికీ పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న విమర్శలు అన్యాయమని మంత్రి వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణంగా పడే వర్షాలు తగ్గే అవకాశం ఉందని మంత్రి హెచ్చరించారు. అందువల్ల రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ రైతులకు భరోసా ఇచ్చే పంటగా మారుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 26: ఎబోలా వైరస్‌పై తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎబోలా కేసులు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎబోలా లక్షణాలు ఉన్న వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. ఎబోలాపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కట్టుదిట్టమైన స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. డీఆర్సీ, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్కానింగ్ చేస్తున్నామన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక వైద్య బృందాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో 10 పడకల ఐసోలేషన్ వార్డు ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. డాక్టర్ సునీల్ కుమార్ నోడల్ అధికారిగా నియామించినట్లు చెప్పారు. అనుమానితుల సాంపుల్స్‌ను మహారాష్ట్ర పుణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపామన్నారు. దేశాల నుంచి 58 మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారిలో ఎవరికీ ఎబోలా లక్షణాలు లేవని తెలిపారు. 58 మందిని 21 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో అధికారులు ఉంచారని గుర్తు చేశారు. 108 అంబులెన్స్‌లను 24 గంటలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. అన్ని ప్రభుత్వాసుపత్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు.

## హైదరాబాద్‌లో మరో జీసీసీ: మంత్రి దుద్దిళ్ల

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా వెలుపల మొదటి జీసీసీని ఏర్పాటు చేయడానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసుకోవడం మన ప్రతిష్ఠను మరింత పెంచుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రీజెనరాన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బ్యారీ కోవల్ ఆధ్వర్యంలో ఓ ప్రతినిధి బృందం మంత్రితో భేటీ అయింది. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో జీసీసీ ఏర్పాటుకు సంబంధించి బ్యారీ కోవల్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ సీఈవో సర్వేశ్ సింగ్‌లు అవగాహన పత్రాన్ని (ఎంవోయూ) మార్చుకున్నారు. అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. జీసీసీల రాకతో మన ఐటీ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ఉద్యోగావకాశాలు పెరుగుతా యని పేర్కొన్నారు.



## బాల్య వివాహాల వల్ల నష్టాలు

### కమిషనర్ వెంకటేశ్వర నాయక్

చౌటుప్పల్ మే 26 వార్తా వేదిక సూర్య

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈ నెల 25 నుండి 30 తేదీ వరకు నిర్వహించబడుతున్న మహిళా వారోత్సవాలు లో భాగంగా చౌటుప్పల్ బంగారుగడ్డ అంగన్వాడి సెంటర్ లో బాల్య వివాహాలు నిర్మూలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ బాల్య వివాహాల - బతుకు ఆగం బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్ధాలు, చట్టపరమైన చర్యలు కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తూ ఆడ మగ పిల్లలకు సమానంగా అవకాశాలు కల్పించాలని తెలిపినారు. ఉమెన్ సేఫ్టీ కౌన్సిలర్ శ్రీవాణి మాట్లాడుతూ భార్యాభర్తల మధ్య వచ్చే తగువులు పెద్దవి కాకుండా కౌన్సిలింగ్ ద్వారా పరీక్షించే విధంగా చట్టం అవకాశం కల్పిస్తుందని తెలిపారు ఎస్సై అజయ్ భార్గవ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా పిల్లలను చదువుల పై దృష్టి పెట్టే విధంగా చేయాలని, యువతకు డ్రైవింగ్, మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు ఈ కార్యక్రమంలో మత పెద్దలు శ్రీనివాసాచార్యులు, ఖాజీ ఖమ్రుద్దీన్, పాస్టర్ శతజ్ఞ షీ టీం రవీందర్ రెడ్డి అంగన్వాడి సూపర్వైజర్ శోభారాణి మేడం, స్కోప్ ఎన్జీవో బి నరసింహ రాజు, అంగన్వాడి టీచర్స్ మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు

## తుర్క కాశ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

చౌటుప్పల్ మే 26 వార్తా వేదిక సూర్య



తుర్క కాశ కార్మికుల సమస్యల గురించి గత శాసనమండలి సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినందుకు కృతజ్ఞతగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో పి.బి గార్డెన్ లో తెలంగాణ తుర్క కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం నుంచి మంజూరైన రాళ్లు కట్ చేసే కట్టర్లను వంద మందికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మరియు సియాసత్ హబ్ ఫౌండేషన్ చైర్మన్ అమీర్ అలీ ఖాన్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నెలికంటి సత్యం ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తుర్క కాశ కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించాలి

### అంబటి చెన్న కృష్ణయ్య

తుర్కపల్లి మే 26 వార్తా వేదిక సూర్య



పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో తుర్కపల్లి గ్రామ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా పెండెం జ్ఞానేశ్వర్, గౌరవ అధ్యక్షునిగా అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధ్యక్షునిగా కళ్యాణం కృష్ణ ప్రధాన కార్యదర్శిగా పెండెం నరసింహులు, జాయింట్ సెక్రెటరీగా పిండం నరేందర్, కోశాధికారిగా సామల నర్సింలు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పెండెం రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పద్మశాలిలు అందరూ ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందజేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెండెం రాములు, పెండెం బలరాం ,పెండెం పాండు, పెండెం శంకర్, పెండెం బాల శంకర్, పెండెం పాండు, గణపురం వనిత్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఉద్యమకారిణి బెల్లి లలిత వర్ధంతి

చౌటుప్పల్ మే 26 వార్తా వేదిక సూర్య.



చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక ఉద్యమకారిణి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అమరురాలు బెల్లి లలిత వర్ధంతి కార్యక్రమాన్ని యాదవ సంఘం నాయకులు, సామాజిక కార్యకర్తలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డా. చిలకల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు చినుకాని మల్లేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులు పర్వతాలు యాదవ్, డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్ యాదవ్, గౌరవ నాయకుడు రొండే నరసింహ యాదవ్, సర్పంచ్ స్వామి యాదవ్, గజ్జి పాండ యాదవ్, సాయి కుమార్ యాదవ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొదటగా బెల్లి లలిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అనంతరం ఆమె తెలంగాణ ఉద్యమంలో చేసిన త్యాగాలు, సామాజిక సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలిచి పోరాడిన బెల్లి లలిత అక్కను ఆ నాటి పెత్తందారీ వర్గాలు కుట్రపూరితంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ పాటల రూపంలో ప్రజల్లో చైతన్యం నింపిన బెల్లి లలిత అక్క ఉద్యమ స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె పాటలు, ప్రసంగాలు తెలంగాణ ప్రజల్లో స్వీయ గౌరవాన్ని పెంపొందించాయని తెలిపారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రజల ముందుకు తీసుకువచ్చి సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు.

యాదవ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల ఆశయాలను నేటి పాలకులు గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి అనేక మంది అమరుల త్యాగాలు కారణమయ్యాయని, అలాంటి అమరుల కుటుంబాలకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు ఎమ్మెల్సీ పదవులు కల్పించి గౌరవించాలని కోరారు.

అలాగే బెల్లి లలిత అక్క విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసి తెలంగాణ సమాజం తరఫున ఘన నివాళి అర్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమె జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, విద్యార్థులకు ఆమె ఉద్యమ చరిత్రను తెలియజేయడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని సూచించారు.

యాదవ సంఘం మండల అధ్యక్షుడు చినుకాని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలలో చైతన్యం నింపిన బెల్లి లలిత అక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం యువత బాధ్యత అని తెలిపారు. సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులను స్మరించుకోవడం ద్వారా యువతలో సామాజిక బాధ్యత పెరుగుతుందని పేర్కొన్నారు.

డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు చినుకు శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ బెల్లి లలిత అక్క ఉద్యమం కేవలం తెలంగాణకే పరిమితం కాలేదని, అది సామాజిక న్యాయం కోసం సాగిన గొప్ప ఉద్యమమని అన్నారు. తెలంగాణలోని వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆమె గళమెత్తి పోరాడారని గుర్తు చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బెల్లి లలిత అక్క చేసిన త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం తెలంగాణ అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, యువకులు, మహిళలు, సామాజిక కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసే విధంగా సాగింది.

# నేర నియంత్రణ లక్ష్యంగా కార్డెన్ సెర్చ్

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో మే 26 వార్త వేదిక సూర్య



నల్లగొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ పట్టణాన్ని అష్ట దిగ్బంధం చేసి నిరంతరం రద్దీ గల ప్రాంతాలు సతీష్ నగర్ తో పాటు ఇతర పలు ప్రాంతాల్లో 10 బృందలుగా ఏర్పాటు చేసి మంగళవారం తెల్లవారుజామున విస్తృత స్థాయిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అనుమానితుల గుర్తింపు, అక్రమ కార్యకలాపాల అరికట్టడం లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.

ఈ ఆపరేషన్ నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ఏడు మంది సీఐలు,18 మంది ఎస్.ఐలతో నార్కోటిక్ డాగ్ తో కలిపి సుమారు 200 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, పట్టణంలోని పలు కాలనీలు, అనుమానిత ప్రాంతాలు, లాడ్జీలు, అద్దె గదులు, రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

పట్టణంలో సుమారు 360 ఇండ్లలో తనిఖీలు నిర్వహించగా, 46 మంది అనుమానితులను గుర్తించి వారి వివరాలు సేకరించి పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు చెందిన 18 మంది వ్యక్తులను గుర్తించారు. వీరిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన 10 మంది, బీహార్‌కు చెందిన 4 మంది, తమిళనాడు కు చెందిన 1 వ్యక్తి, అస్సాం కు చెందిన 1 వ్యక్తి, హర్యానాకు చెందిన 2 మంది ఉన్నారు. తనిఖీలలో భాగంగా ఇద్దరు రౌడీషీటర్లు,5 మంది ట్రబుల్ మాంగర్స్‌ను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. అలాగే ఆరుగురికి గంజా టెస్ట్ లు నిర్వహించగా వీరిలో ఇద్దరిని గంజా సేవించినట్లు గుర్తించడం జరిగింది.అలాగే అక్రమంగా నిల్వ ఉంచిన 16 గుట్కా బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు, రిజిస్ట్రేషన్ సక్రమంగా లేని 54 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు (త్రిచక్ర వాహనాలు) వీటిలో అదిక శబ్దం కలిగిన 02 వాహనాలను స్వాధీనం చేసుకొని సంబంధిత కేసులు నమోదు చేస్తున్నారు. అదనంగా 4 సెల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీసు శాఖ వెల్లడించింది.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

### డివైఎఫ్ఐ ఆధ్వర్యం లో బైక్‌లను నెట్టుకుంటూ నిరసన

నల్లగొండ బ్యూరో, మే 26 (వార్తా వేదిక సూర్య )



పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండలోని సుభాష్ విగ్రహం నుండి క్లాక్ టవర్ వరకు బైక్‌లను నెట్టుకుంటూ వెళ్లి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. ఒకవైపు ప్రజల ఆదాయం తగ్గిపోతుండగా, మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల ఆదాయాన్ని పెంచాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోగా, ప్రజలపై మరింత భారాలు మోపుతూ "మునిగే నక్కపై తాటి పండు పడ్డట్లు" పరిస్థితిని సృష్టిస్తోందని విమర్శించారు.

క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని చెబుతూ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతున్నారని, కానీ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు మాత్రం రూపాయి కూడా తగ్గించడం లేదని ఆరోపించారు. దేశం, ధర్మం పేరుతో మాట్లాడుతున్న పాలకులు దేశ ప్రజలను ధరల మోతతో బ్రతకనివ్వడం లేదన్నారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే దశలవారీగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ప్రజావ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కార్లపూడి రాము, మాదాసు రావణ్, ఎండీ అదిల్, శివ, సాయి, రోహిత్, మధు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ డైట్ కాలేజ్ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం

### నలుగురు తీవ్ర గాయాలయ్యాయి

నల్గొండ, వార్తా వేదిక సూర్య



నల్గొండ పట్టణంలో మిర్యాలగూడ రోడ్డు లో డైట్ కాలేజ్ దగ్గర లో బైక్ అదుపుతప్పి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులకు తీవ్రంగా గాయలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో సమాచారం అందుకున్న నల్గొండ 108 సిబ్బంది రాద, వెంకటయ్య లు ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన నలుగురికి ప్రథమ చికిత్స అందిస్తూ నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకే బైక్ మీద నలుగురు వ్యక్తులు ప్రయాణించడమే ప్రమాదానికి కారణం అని తెలుస్తోంది.



## సిఐటియు జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రం విడుదల

తుర్కపల్లి మే 26 వార్తా వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద సిఐటియు జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కేంద్ర ప్రభుత్వం మార్చిందని వీటిని ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయాలని చూస్తుందని ఈ లేబర్ కోడ్స్ లు కార్మికులకు పాలిట శాపంగా మారాయని కార్మికులపై పరిభారాన్ని పెంచే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదని అన్నారు ఇలాంటి వాతావరణంలో కార్మికులకు రాజకీయ శిక్షణ తరగతులు ఎంతో అవసరమని ఈనెల 28 29 నా బోనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలోని తీరందాసు గోపి హాల్లో జరుగుతున్నవి సిఐటియు రాష్ట్ర నాయకత్వం క్లాసులు బోధిస్తారు ఈ క్లాసులు కార్మికులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం ఆటో యూనియన్ నాయకులు శ్రావణ్ కుమార్ కరుణాకర్ ఆంజనేయులు తిప్పర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ లో ఘనంగా 108 నేషనల్ పైలట్ డే వేడుకలు

నల్గొండ, వార్తా వేదిక సూర్య



ఈరోజు అనగా మే 26 మంగళవారం రోజున 108 నేషనల్ పైలట్ డే దినోత్సవం సందర్భంగా నల్గొండ లో స్థానిక 108 కార్యాలయంలో ఉమ్మడి జిల్లా 108 అంబులెన్స్ సేవల ప్రోగ్రాం మేనేజర్ సలీం గారి అద్వర్యం లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసారు ఈ సందర్భంగా మేనేజర్ సలీం గారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులో ఎంతో చాకచక్యంగా డ్రైవింగ్ చేస్తూ ఎందరో పేద ప్రజలను ఆసుపత్రికి తరలిస్తున్న 108 పైలట్ లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ప్రదీప్ గారు మరియు పైలట్ లు వెంకటయ్య, కోటేష్, మహేష్, చంద్రశేఖర్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సంపుటి : 2 సంచిక: 7 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ బుధవారం, మే 27, 2026



## ఫార్మా కంపెనీ నిర్మాణ పనులు నిలిపివేయ్యాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం**

గట్టుప్పల.మే 26.వార్త వేదిక సూర్య:
గట్టుప్పల మండల కేంద్రంలో పుట్టపక రోడ్డు లో నిర్మిస్తున్న కాంతి లాబరేటరీ కంపెనీ నిర్మాణ పనులు నిలిపివేయాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం పేర్కొన్నారు.గట్టుప్పల నారాయణపురం మునుగోడు మండల ప్రాంతం ప్రజలను కాపాడాలని ఫార్మా కంపెనీ పనులు వెంటనే నిలిపివేయాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్ లకు వినతిపత్రం అందజేశారు. కంపెనీ నిర్మాణ పనుల ప్రదేశాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ గతంలోనే ఫార్మా కంపెనీ పనులు జరుగుతున్న సందర్భంలో గట్టుప్పల చుట్టుపక్క గ్రామాల అన్ని పార్టీల నాయకులు ప్రజలు అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాడి అధికారులను గత ప్రభుత్వం లో మంత్రులను ఎమ్మెల్యే ను కలిసి నిర్మాణ పనులు నిలిపి వేయించామని తెలిపారు. ఈ మధ్య నిర్మాణ పనులు జరుగుతునందున వెంటనే ఎమ్మెల్యే అధికారులు స్పందించి పనులు నిలిపివేయించాలని తెలిపారు. కంపెనీ అనుమతులు రద్దు చేసే వరకు పోరాడతామని తెలిపారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

నల్లగొండ బ్యూరో, మే 26 (వార్తా వేదిక సూర్య )



పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మిషన్ భగీరథ కార్మికులు మంగళవారం జిల్లా కేంద్రంలోని పానగల్ లో ఉన్న మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం ముందు బి ఆర్ టి యు,ఏఐటీయూసీ సంఘాలు సంయుక్తంగా నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆర్డీయూ సంఘం నాయకులు నిమ్మనగోటి శీను మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేదనాలను వెంటనే చెల్లించి పనికి తగ్గ వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు వచ్చే జీతాలకు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్రోల్ ధరలు పెరగడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పిల్లల చదువులకు అప్పులు చేయక తప్పడం లేదన్నారు.13వేల వేతనంతో కుటుంబ ఖర్చులు ఎలా సరిపోతాయని అన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల వేతనాలను పెంచి కాంట్రాక్టర్ కు సంబంధం లేకుండా కార్మికుల ఎకౌంట్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంతనాల దయాకర్, ఫయాజుద్దీన్, జలంధర్, సతీష్, నాగరాజు, వెంకన్న,మహేష్,వెంకట్ రెడ్డి, రఘుపతి, ఫ్రాన్సిస్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా జక్కని అనిత పద్మశాలి నియామకం

**- ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన వైస్ చైర్మన్**

రాజేంద్రనగర్,మే 26 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా నియమితులైన జక్కని అనిత పద్మశాలి , తన నియామకానికి కృతజ్ఞతలు తెలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పదవి వచ్చిందని రిలాక్స్ కాకుండా ప్రజల కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కూడా సమిష్టిగా పనిచేయాలని ఆయన సూచిం చారు.చేనేత రంగ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా శ్రమించాలని, అలాగే నేత సామాజిక వర్గాలను కాంగ్రెస్ పార్టీకి మరింత దగ్గర చేయాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని అన్ని మండలాల స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, అట్టడుగున ఉన్న వర్గాలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా తనకు నామినేటెడ్ పదవి ఇచ్చినందుకు ముఖ్య మంత్రికి జక్కని అనిత పద్మశాలి ధన్యవాదాలు తెలిపారు.

# కాటేడాన్, శివరాంపల్లి వాసవి క్లబ్ సేవా కార్యక్రమం




**- ఉచిత మజ్జిగ పంపిణీతో ప్రజలకు ఉపశమనం**

**- అధ్యక్షులు కంది నర్సింహా గుప్త దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు**

రాజేంద్రనగర్, మే 26 ( వార్త వేదిక సూర్య ) :

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని ఉపశమనం కలిగించే లక్ష్యంతో శివరాంపల్లి వాసవి క్లబ్ కాటేదాన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కట్టేధన్ మెయిన్ రోడ్డులోని శ్రీ హనుమాన్ రైస్ షాప్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కంది నర్సింహా గుప్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మజ్జిగ స్వీకరించారు. ఈ కార్యక్రమానికి 102ఎ క్లబ్ నెం.1095 జోన్ చైర్మన్ బాదం సురేష్ కుమార్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. సమాజ సేవలో వాసవి క్లబ్ సభ్యులు ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అదే సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కంది నర్సింహా గుప్త దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సభ్యులు




వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వాసవి క్లబ్ సభ్యులు తెలిపారు. .ఈ కార్యక్రమం లో క్లబ్ సెక్రెటరీ అన్నం జగదీశ్వర్ గుప్త, కోశాధికారి కొండూరి నర్సింహులు గుప్త, క్లబ్ ఆర్గనైజర్ పెంటపాటి శ్రీనివాస రావు గుప్త, క్లబ్ మాజీ అధ్యక్షులు పారెపల్లి నర్సింహులు గుప్త,, గుడిపల్లి రవి కుమార్ గుప్త, గౌరీశెట్టి చెంద్రమౌళి గుప్త, మురికి కాశినాథ్ గుప్త, చిత్తనూరి శేఖర్ గుప్త, అన్నం లక్ష్మీనారాయణ గుప్త, కంది మహేష్ గుప్త మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# 31న రామకృష్ణ హై స్కూల్ సర్కిల్ వద్ద భవ్య హిందూ సమ్మేళనం

## నాతన ధర్మాన్ని కాపాడుకుందాం -- మనమంతా ఒకటి అవుదాం

**- సనాతన ధర్మ రక్షణకు సమాజం ఐక్యంగా ముందుకు రావాలి**

రాజేంద్రనగర్, మే 26 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్, మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని రామకృష్ణ హై స్కూల్ సర్కిల్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్యానికి వేదికగా మారనుంది. ఈ నెల 31వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "సనాతన ధర్మాన్ని కాపాడు కుందాం -- మనమంతా ఒకటి అవుదాం" అనే మహత్తర నినాదంతో భవ్య హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మ పరిరక్షణ, సమాజ ఐక్యత లక్ష్యంగా ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నేటి తరానికి మన గొప్ప సంస్కృతి, ఆచారాలు, దేశభక్తి, సేవా భావాన్ని పరిచయం చేయడం అత్యంత అవసరమని తెలిపారు. ఆధ్యాత్మికతతో కూడిన సమాజ నిర్మాణం ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని నిర్వాహకులు అభిప్రాయ పడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మన ధర్మం మన అస్తిత్వం... మన సంస్కృతి మన గర్వకారణం... హిందూ సమాజ ఐక్యతే భారతదేశ బలం అని పేర్కొన్నారు. సనాతన ధర్మం ప్రపంచానికి శాంతి, సహనం, మానవతా విలువలను అందించిన మహోన్నత జీవన విధానమని తెలిపారు. ప్రతి కుటుంబం, ప్రతి యువకుడు, ప్రతి మహిళ ధార్మిక చైతన్యంతో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని





పిలుపునిచ్చారు.ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు కేవలం ఒక సంస్థ వేడుకలు మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక పరిరక్షణ, జాతీయ చైతన్యం పెంపొందించడంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందనికొనియాడారు.ఈ భవ్య హిందూ సమ్మేళనంలో పద్మశాలి పురం, టీఎన్జీఓస్ కాలనీ, మధుభన్ కాలనీ, ఆదర్శ కాలనీ, భావన ఋషి కాలనీ ప్రాంతాల ప్రజలు, యువత, మహిళలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఒక్కటైన సమాజమే శక్తివంతమైన దేశానికి పునాది... సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత అని నిర్వాహకులు స్పష్టం చేశారు.


## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 26(వార్త వేదిక సూర్య)

అధికమాసం సందర్భంగా మోండా మార్కెట్ డివిజన్ కుమ్మరిగూడ లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలోని మంగళవారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి అధిక వాయినాలు, ఓడి బియ్యం



సంపర్పించి, కోటి మణిదీప వర్ణన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.



## పేద కుటుంబానికి కొండంత అండగా పోస్టల్ బీమా: రూ. 559 ప్రీమియంతో రూ. 10 లక్షల క్లైయిమ్ అందజేత

**- తపాలా శాఖ, స్టార్ హెల్త్ చొరవ: కాటేదాన్ నివాసి కుటుంబానికి రూ. 10 లక్షల ప్రమాద బీమా క్లైయిమ్ పరిష్కారం**

రాజేంద్రనగర్, మే 26 ( వార్త వేదిక సూర్య ) :

సాధారణ కూలీ కుటుంబానికి తపాలా శాఖ అందించిన బీమా పథకం కొండంత అండగా నిలిచింది. కేవలం రూ. 559 స్వల్ప ప్రీమియంతో తీసుకున్న ప్రమాద బీమా పాలసీ ద్వారా, ఒక బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల క్లైయిమ్ మొత్తం అందింది. తపాలా శాఖ, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ), మరియు స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త సహకారంతో ఈ క్లైయిమ్ పరిష్కార ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారు.స్థానిక కాటేదాన్ ప్రాంత నివాసి, దివంగత బోయిని మొగులన్న కూలీ వృత్తి చేస్తూ జీవనం సాగించేవారు. ఆయన తపాలా శాఖకు చెందిన రూ. 559 ప్రమాద బీమా పథకంలో చేరారు. దురదృష్టవశాత్తు, వనపర్తి జిల్లా కాతేపల్లి గ్రామంలో ఒక బావిలో ప్రమాదవశాత్తు పడి ఆయన మరణించారు. కుటుంబ యజమానిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు తపాలా శాఖ, ఐపీపీబీ మరియు స్టార్ హెల్త్ బృందాలు తక్షణమే స్పందించి.అధికారులు సమన్వయంతో క్లైయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, రూ. 10,00,000 బీమా మొత్తాన్ని మృతుని భార్య, నామినీ అయిన బోయిని పద్మకు అందజేశారు. సామాన్య, పేద పౌరులకు సైతం సులభంగా, సరసమైన ధరల్లోనే బీమా పథకాలను అందిస్తూ, విపత్కర పరిస్థితుల్లో వారికి ఆర్థిక భద్రత కల్పించడమే తమ ప్రధాన నిబద్ధత అని తపాలా శాఖ మరియు ఐపీపీబీ అధికారులు ఈ సందర్భంగా పునరు ద్ఘాటించారు.

ఈ క్లైయిమ్ బదిలీ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ కె.ఈ. జోయెల్, ఐపీపీబీ సీనియర్ మేనేజర్ సీహెచ్ శోభ, ఐపీపీబీ ఎగ్జిక్యూటివ్ ఉజ్మా ఖానం, స్టార్ హెల్త్ క్లస్టర్ మేనేజర్ జె. పవన్ కుమార్, ఓపి వెంకట్ రెడ్డి, కాటేదాన్ ఎస్‌పీఎం ఆర్. ప్రసాద్, పోస్ట్ మెన్ టి. శివ కుమార్, మరియు ఆర్. శివ, ప్రత్యూష, మహమ్మద్ జియావుల్ హక్, జాబిలి తదితరులు పాల్గొన్నారు.

## మైలర్ దేవ్‌పల్లి అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం





రాజేంద్రనగర్, మే 26 ( వార్త వేదిక సూర్య ) :

మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజానికి తీవ్రమైన హానికరమని, చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎం చంద్రకళ, ఎ.ఎన్.ఎమ్‌లు శిరీష, వసంత, జుబేదా, ఎస్.ఎల్.ఎఫ్--1 అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు విమలమ్మ, ఎస్.ఎల్.ఎఫ్--2 అధ్యక్షురాలు భూదేవి, ఉపాధ్యక్షుడు మణిగౌడ్, ఆర్పీ అమీనా బేగం, ఎన్.జి.ఓ సభ్యులు మమత, అర్షిత, లక్ష్మీనరసింహ శర్మ, ఎన్.ఆర్.పి శర్మ, శరవణ, అంగన్వాడీ టీచర్లు మాధవి, సంగీత, కనకవ్వ, సుమిత్ర, అనిత, సబిత తదితరులు పాల్గొన్నారు.



## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

### - రాజేంద్రనగర్ పోలీసుల కృషితో బాధితురాలికి న్యాయం

**రాజేంద్రనగర్, మే 26 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని అత్యాచారం మరియు పోక్సో చట్ట కేసుల విచారణకు సంబంధించిన ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. పోలీసుల వివరాల ప్రకారం, క్రైం నెంబర్ 918/2019, ఎస్సీ నెంబర్ 388/2020 కేసులో భారతీయ దండన చట్టం సెక్షన్ 376 ఏబీ, పోక్సో చట్టం సెక్షన్ 6 రీడ్ విత్ 5(ఎం) కింద నమోదైన కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడు చిలుకూరు సందీప్ కుమార్ అలియాస్ శ్యామ్‌ను దోషిగా తేల్చింది. నిందితుడు చిలుకూరు సందీప్ కుమార్ అలియాస్ శ్యామ్, రాములు కుమారుడు, వయస్సు 20 సంవత్సరాలు, విద్యార్థి, ఎర్రబోడ, అప్పర్‌పల్లి, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా నివాసి.

న్యాయస్థానం నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానా విధించింది. అదేవిధంగా బాధితురాలికి రూ. 3 లక్షల పరిహారం మంజూరు చేసింది. ఈ కేసు దర్యాప్తులో అప్పటి దర్యాప్తు అధికారులు కే. అశోక్ చక్రవర్తి, ఏసీపీ డివిజన్ రాజేంద్రనగర్ (ప్రస్తుతం పదవీ విరమణ), ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. వెంకటేశ్వర్ రెడ్డి, సీడీవో వి. కృష్ణయ్య, సమన్స్ అధికారి వై. నర్సింహులు, బ్రీఫింగ్ ఆఫీసర్ విజయలక్ష్మి వాసి తదితరులు అభియోగ పక్షం తరఫున కోర్టులో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎస్‌హెచ్‌వో ఎం. ముత్తు యాదవ్ మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక నేరాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు.

## సెన్సస్ 2027 నిబంధనలకు విరుద్ధంగా గణన గృహాల కేటాయింపు

### - ఎన్యూమరేటర్లపై తీవ్ర ఒత్తిడి : తపస్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు మదగని బాలకృష్ణ

**రాజేంద్రనగర్, మే 26 ( వార్త వేదిక సూర్య ) :**



సెన్సస్ 2027 నిబంధనలకు విరుద్ధంగా జి హెచ్ ఎం సి రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఎన్యూమరేటర్లకు అధిక సంఖ్యలో సెన్సస్ హౌ సెస్ కేటాయించడం జరుగుతోందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

సెన్సస్ 2027 మార్గదర్శకాల ప్రకారం ఒక ఎన్యూమరేటర్‌కు 150 నుంచి 180 గణన గృహాలు మాత్రమే కేటాయించాల్సి ఉండగా, జి హెచ్ ఎం సి రాజేంద్రనగర్ సర్కిల్‌లో 400 నుంచి దాదాపు 800 వరకు గణన గృహాలు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో ఎన్యూమరేటర్లు తీవ్ర ఒత్తిడికి గురవు తున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళా ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన 780 వరకు గృహాల సంఖ్యను తగ్గించాలని కోరినా, "ఇచ్చినవన్నీ పూర్తి చేయాల్సిందే" అంటూ అధికారులు బెదిరిం పులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా సెన్సస్ గ్రూపుల్లో తప్పుడు సమాచారంతో ఎన్యూమరేటర్ల పేర్లను ప్రస్తావిస్తూ వాయిస్ మెసేజ్‌లు పెట్టి మానసిక వేదనకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, అధిక గణన గృహాల కేటాయింపుతో ఒత్తిడిలో తప్పులు జరిగే అవకాశం ఉందని, దాంతో సేకరించే సమాచారం కూడా తప్పుగా నమోదయ్యే పరిస్థితి ఏర్పడవచ్చని తెలిపారు. కాబట్టి సెన్సస్ 2027 నిబంధనల ప్రకారం గణన గృహాల కేటాయింపును పునర్వ్యమర్శించి, ఎన్యూమరేటర్లకు అవసరమైన సహకారం అందిస్తూ వారి విధులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను తపస్ నాయకులు కోరారు.

# కొత్తచెరువు పునరుద్ధరణ పనులు వేగవంతం: ఆక్రమణలపై 'హైడ్రా' ఉక్కుపాదం





### కొత్తచెరువు పునరుద్ధరణ పనులు వేగవంతం: ఆక్రమణలపై 'హైడ్రా' ఉక్కుపాదం

### -ఒకోకాపేట్‌లో 'గోల్డ్ ఫిష్ విలాస్' ప్రహరీ గోడ కూల్చివేత

### - రంగంలోకి హైడ్రా, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులు

### - పునరాక్రమణలు జరగకుండా చెరువు చుట్టూ ఫెన్సింగ్ పనులు ప్రారంభం

**రాజేంద్రనగర్,మే 26 ( వార్త వేదిక సూర్య ) :**
హైదరాబాద్ శివార్లలోని జలవనరుల పరిరక్షణ, ఆక్రమణల నివారణే లక్ష్యంగా 'హైడ్రా' తన మార్కు చర్యలను మరింత ముమ్మరం చేసింది. తాజాగా గండిపేట మండలం కోకాపేట్ పరిధిలోని 'కొత్తచెరువు' పునరుద్ధరణ, సుందరీకరణ పనుల్లో భాగంగా మంగళవారం అధికారులు భారీ కూల్చివేతలు చేపట్టారు. చెరువు పరివాహక ప్రాంతాన్ని (ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్) ఆక్రమించి నిర్మించినట్లు గుర్తించిన 'గోల్డ్ ఫిష్ విలాస్'కు చెందిన ప్రహరీ గోడను హైడ్రా సిబ్బంది భారీ యంత్రాలతో కూల్చివేశారు. ఈ ఆకస్మిక చర్యతో స్థానికంగా పెద్ద ఎత్తున కలకలం రేగింది. గత కొంతకాలంగా కోకాపేట్ కొత్తచెరువు పరిధిలో అక్రమ నిర్మాణాలు వెలిసాయనే ఫిర్యాదుల నేపథ్యంలో, ఇరిగేషన్ (నీటి పారుదల) శాఖ అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చెరువు సరిహద్దులను రీ-సర్వే చేశారు. నిబంధనల ప్రకారం చెరువు భూభాగంలోకి వచ్చిన నిర్మాణాలను గుర్తించి, హైడ్రాకు నివేదించారు.

ఈ క్రమంలో మంగళవారం ఉదయం హైడ్రా బలగాలతో పాటు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు భారీ బందోబస్తు మధ్య క్షేత్రస్థాయికి చేరుకున్నారు. గోల్డ్ ఫిష్ విలాస్ ప్రహరీ గోడ చెరువు పరిధిలోకి వచ్చినట్లు నిర్ధారించుకుని, తక్షణమే కూల్చివేత ప్రక్రియను పూర్తి చేశారు. గతంలో కూల్చివేతలు చేపట్టిన చోట మళ్లీ ఆక్రమణలు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తడంతో, ఈసారి అధికారులు పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. కూల్చివేతలు పూర్తయిన వెంటనే, సదరు భూమి మళ్లీ అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా ఉండేందుకు చెరువు చుట్టూ శాశ్వత ప్రాతిపదికన ఫెన్సింగ్ (ఇనుప కంచె) ఏర్పాటు చేసే పనులను తక్షణమే ప్రారంభించారు.

చెరువు పూర్తి విస్తీర్ణాన్ని కాపాడుకుంటూ, భవిష్యత్తులో దీనిని ఒక చక్కని పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు వీలుగా పునరుద్ధరణ పనులను వేగవంతం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నగరంలోని మరియు శివారు ప్రాంతాలలోని చెరువులు, కుంటలు, నాలాల సంరక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని హైడ్రా ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. చెరువులను ఆక్రమించి ఎంతటి పెద్ద నిర్మాణాలు చేపట్టినా, ఎంతటి ప్రాబల్యం ఉన్న వారైనా సరే చట్టపరమైన చర్యలు తప్పవు. కొత్తచెరువు పునరుద్ధరణ పనులను నిరంతరాయంగా కొనసాగిస్తాం. ప్రజలు కూడా జలవనరుల పరిరక్షణకు సహకరించాలి అని ఇరిగేషన్ మరియు హైడ్రా అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సెన్సస్ 2027 నిబంధనలకు విరుద్ధంగా గణన గృహాల కేటాయింపు

### - ఎన్యూమరేటర్లపై తీవ్ర ఒత్తిడి : తపస్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు మదగని బాలకృష్ణ

సెన్సస్ 2027 నిబంధనలకు విరుద్ధంగా జి హెచ్ ఎం సి రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఎన్యూమరేటర్లకు అధిక సంఖ్యలో సెన్సస్ హౌసెస్ కేటాయించడం జరుగుతోందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

సెన్సస్ 2027 మార్గదర్శకాల ప్రకారం ఒక ఎన్యూమరేటర్‌కు 150 నుంచి 180 గణన గృహాలు మాత్రమే కేటాయించాల్సి ఉండగా, జి హెచ్ ఎం సి రాజేంద్రనగర్ సర్కిల్‌లో 400 నుంచి దాదాపు 800 వరకు గణన గృహాలు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో ఎన్యూమరేటర్లు తీవ్ర ఒత్తిడికి గురవు తున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళా ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన 780 వరకు గృహాల సంఖ్యను తగ్గించాలని కోరినా, "ఇచ్చినవన్నీ పూర్తి చేయాల్సిందే" అంటూ అధికారులు బెదిరిం పులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా సెన్సస్ గ్రూపుల్లో తప్పుడు సమాచారంతో ఎన్యూమరేటర్ల పేర్లను ప్రస్తావిస్తూ వాయిస్ మెసేజ్‌లు పెట్టి మానసిక వేదనకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, అధిక గణన గృహాల కేటాయింపుతో ఒత్తిడిలో తప్పులు జరిగే అవకాశం ఉందని, దాంతో సేకరించే సమాచారం కూడా తప్పుగా నమోదయ్యే పరిస్థితి ఏర్పడవచ్చని తెలిపారు. కాబట్టి సెన్సస్ 2027 నిబంధనల ప్రకారం గణన గృహాల కేటాయింపును పునర్వ్యమర్శించి, ఎన్యూమరేటర్లకు అవసరమైన సహకారం అందిస్తూ వారి విధులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను తపస్ నాయకులు కోరారు.

## తాగునీటి సమస్యల పరిష్కారానికి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ డీజీఎంతో మాజీ ప్రజాప్రతినిధుల సమావేశం





**రాజేంద్రనగర్, మే 26 ( వార్త వేదిక సూర్య ) :**
నగరంలోని నివాసితులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (వాటర్ డిపార్ట్‌మెంట్) డీజీఎం శ్రీ జోహర్ అలీ గారిని మాజీ మేయర్ బి. మహేందర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ పాపయ్య యాదవ్ , ఎన్ఆర్‌సీడబ్ల్యూఏ అధ్యక్షుడు జనాబ్ మస్తాన్ అలీ సాబ్, జనాబ్ రహ్మాన్ షరీఫ్ సాబ్ మరియు నవాజ్ హుస్సేన్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆల్టర్నేట్ రోజులలో తాగునీటి సరఫరా, తక్కువ నీటి ప్రెషర్, పాత నీటి పైపుల స్థానంలో కొత్త పైపుల ఏర్పాటు మరియు ఇతర నీటి సంబంధిత సమస్యలపై అధికారులతో చర్చిం చారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని డీజీఎం జోహర్ అలీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే రాబోయే ఈద్-ఉల్-అధా పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు తాగునీటి సరఫరా అందించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసినట్లు మాజీ కార్పొరేటర్ పాపయ్య యాదవ్ తెలిపారు.



## శంషాబాద్‌లో నార్కోటిక్ డ్రగ్స్‌పై ప్రత్యేక తనిఖీలు

### - గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

**రాజేంద్రనగర్, మే 26 ( వార్త వేదిక సూర్య ) :**




శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిం చారు. శంషాబాద్ పోలీసులు మరియు నార్కోటిక్ డ్రగ్స్ టీమ్ సంయుక్తంగా పెద్ద షాపూర్, ముచ్చింతల్, పాలమాకుల తదితర పరిసర గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, టీ స్టాల్స్‌లలో నార్కోటిక్ డ్రగ్ డిటెక్టివ్ డాగ్ సహాయంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామ ప్రజలకు గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. నరేందర్ రెడ్డి, ఎస్ఐ డి. బాల్‌రాజ్, శంషాబాద్ పోలీస్ సిబ్బంది మరియు నార్కోటిక్ డ్రగ్స్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ఉచిత టీబీ అవగాహన మరియు వైద్య శిబిరం

### - టీబీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి అవగాహన, భాగస్వామ్యం ఎంతో అవసరం

**రాజేంద్రనగర్, మే 26 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీలో ట్యూబర్ క్యులోసిస్ ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో బస్తీ దవాఖానా / ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఉచిత టీబీ అవగాహన మరియు వైద్య శిబిరం నిర్వహించారు . ప్రజల్లో టీబీ వ్యాధిపై అవగాహన పెంపొందించడం, ముందస్తు గుర్తింపు మరియు చికిత్సపై చైతన్యం కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. శిబిరంలో వైద్యులు టీబీ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, దగ్గు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, టీకాలు మరియు సమయానికి వైద్యులను సంప్రదించాల్సిన అవసరాన్ని వివరించారు. రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖానా వైద్యులు డాక్టర్ వినీత్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు డాక్టర్ చేతన్, టీబీ విభాగ సిబ్బంది నరేష్, రహీం, ఏఎన్ఎంలు అందాలు, అనురాధ మరియు ఆశా వర్కర్ మీనా పాల్గొన్నారు. శిబిరంలో 130 మందికి పైగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా, అనుమానిత 20 మందికి ఉచిత ఛాతీ ఎక్స్‌రేలు చేసి తదుపరి వైద్య పరీక్షల కోసం రిఫర్ చేశారు. అయితే శిబిరంలో ఎలాంటి పాజిటివ్ టీబీ కేసులు నమోదు కాలేదని వైద్యులు తెలిపారు. చివరగా నిర్వాహకులు ప్రజలు టీబీ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, ప్రభుత్వ టీబీ నియంత్రణ కార్యక్రమాలను వినియోగించుకొని టీబీ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు



# అన్నదాత ఆవేదన...!

## - సజావుగా సాగని కొనుగోలు
## - అస్తవ్యస్తంగా కొనుగోలు కేంద్రాలు
## - రైతులు తీవ్ర ఇక్కట్లు
## - పట్టించుకోని అధికారులు

**సుజాతానగర్, మే 26(వార్త వేధిక సూర్య) :**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి. కళ్ళ ముందే పంటను పెట్టుకొని పడికాపులు కాస్తూ... ఎప్పుడా ఎప్పుడా కొనుగోలు అంటూ ఎదురు చూస్తున్నారు... మరోవైపు గని బ్యాగు లేక ఎదురుచూపులు.. ఇంత జరుగుతున్న పట్టించుకున్న నాధుడే కరువు... ఇది సుజాతనగర్ కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆవేదన...

**సుజాతనగర్ లో అస్తవ్యస్తంగా కొనుగోలు....**

మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర అవ్యవస్థ నెలకొంది. ఒకవైపు కొనుగోలు కేంద్రాల వద్ద వేలాది క్వింటాళ్ల వడ్లు పేరుకుపోతుండగా, మరోవైపు సరిపడా గన్నీ బస్తాలు, హమాలీలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా కొనుగోళ్లు సజావుగా సాగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినా, అక్కడ సరైన ఏర్పాట్లు లేక రోజులు తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.

**కుప్పలు కుప్పలుగా ధాన్యం...**

కొన్ని కేంద్రాల్లో బస్తాలు లేక ధాన్యం కుప్పలుగా నిల్వ ఉండగా, మరికొన్ని చోట్ల బస్తాలు ఉన్నా హమాలీల కొరత కారణంగా కాటాలు వేయడం ఆలస్యమవుతోంది. ఫలితంగా మండుతున్న ఎండలు, అకాల వర్షాల భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే కాటాలు పూర్తయిన ధాన్యాన్ని కూడా మిల్లులకు తరలించడంలో అధికారులు విఫలమవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మిల్లులకు సరఫరా ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యంతో నిండిపోతున్నాయి. కొత్తగా వచ్చిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి కూడా స్థలం లేక రైతులను తిరిగి పంపిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలుస్తోంది.

**మాటలకే పరిమితం**

ప్రభుత్వం రైతులకు అండగా ఉంటామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని రైతు సంఘాలు మండిపడుతున్నాయి.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సమన్వయ లోపం, అధికారుల నిర్లక్ష్యం, రవాణా సౌకర్యాల కొరత కారణంగానే ఈ సమస్యలు ఉత్పన్నమయ్యాయని వారు ఆరోపిస్తున్నారు.బస్తాలు ఉంటే హమాలీలు లేరు.హమాలీలు ఉంటే బస్తాలు లేవు.కాటాలు పడితే మిల్లులకు తరలింపు లేదు...ఇలా ప్రతి దశలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంట పండించేది రైతు, కష్టాలు పడేది కూడా రైతే" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, రైతులను మోసం చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బస్తాలు, హమాలీలు, రవాణా వాహనాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.వేలాది రూపాయల పెట్టుబడితో పంట పండించిన రైతులు ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాస్తూ అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రైతుల్లో అసంతృప్తి మరింత పెరిగే అవకాశముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

"రైతు పండించిన ధాన్యానికి గౌరవం ఎక్కడ..? కొనుగోలు కేంద్రాల్లో అవ్యవస్థలకు బాధ్యత ఎవరిది..?" అనే ప్రశ్నలు ఇప్పుడు సుజాతనగర్ మండలంలో గట్టిగా వినిపిస్తున్నాయి. రైతుల కష్టాలు ఎప్పుడు తీరుతాయోనని అన్నదాతలు ఎదురు చూస్తున్నారు

# బెల్ట్ షాపులపై ఫిర్యాదు

## చర్యలు తీసుకోవాలని డిమాండ్

**సారపాక,మే26 (వార్త వేధిక సూర్య) :**



బూర్గంపాడు మండలంలో బెల్ట్ షాపుల ద్వారా అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని సారపాక గ్రామానికి చెందిన మొహమ్మద్ ఉమర్ ఖాన్ భద్రాచలం ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే మద్యం అమ్మకాలు జరగాల్సి ఉండగా, మండలంలోని పలు గ్రామాల్లో గల్లీ గల్లీకి అనధికారికంగా మద్యం సరఫరా చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. దీంతో యువత మద్యానికి బానిసలై అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. బడి, గుడి అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలు కొనసాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ఇలాంటి అక్రమ మద్యం అమ్మకాలపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, ఫిర్యాదులు వచ్చినా చర్యలు లేకపోవడంతో అక్రమ దందాకు కొందరు అధికారుల అండదండలు ఉన్నాయా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికైనా ప్రభుత్వం అనుమతించిన మద్యం షాపుల్లో మాత్రమే అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులను కోరుతూ ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు

# ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం,మే 26(వార్త వేధిక సూర్య) :**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారు చిలక మొక్కజొన్న నిల్వ గోడౌన్‌తో పాటు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు.

బంగారు చిలక మొక్కజొన్న గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, గోడౌన్‌కు చేరుతున్న మొక్కజొన్న లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్‌లో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, కొత్తగూడెం, టేకులపల్లి, ఇల్లందు, చర్ల, సమ్మెట, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల తదితర మండలాల నుంచి మొక్కజొన్న ఇక్కడికి వస్తోందని తెలిపారు.అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యం కాకుండా రాత్రివేళల్లో కూడా పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం తగిన లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు హమాలీలను నియమించాలని సూచించారు. గోడౌన్‌లో మొక్కజొన్న నిల్వల అన్‌లోడింగ్ తీరును, బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పూర్తి నిల్వ సామర్థ్యాన్ని వినియోగించుకునేలా పంటను నిల్వ చేయాలని, ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిల్వ సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా మొక్కజొన్న బస్తాలను సాధ్యమైనంత ఎక్కువ ఎత్తులో పేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.హమాలీలతో మాట్లాడిన కలెక్టర్, ఒక్క లారీ అన్‌లోడింగ్‌కు ఎంత సమయం పడుతోంది, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, పూర్తి స్థితిపై సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం మే నెలలో ప్రారంభమైన పనులు ఇప్పటివరకు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పనుల ఆలస్యానికి గల కారణాలను వివరంగా నివేదించాలని ఆదేశించారు. పనుల అమలులో జాప్యం చోటుచేసుకున్న కాంట్రాక్టర్లకు మెమోలు జారీ చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల వ్యయంతో మహిళా సాధికారతకు వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాల పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు ఎప్పటిలోగా పూర్తి అవుతాయో అధికారులను ఆరాతీశారు. పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సంఖ్యలో కార్మికులను నియమించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

భవనంలోని ప్రతి బ్లాక్‌ను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయాలని, స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు.ఈ పరిశీలనలో తాసిల్దార్ శిరీష, పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తగిన జాగ్రత్తలు పాటించాలి



## ఎస్పి రోహిత్ రాజ్

**కొత్తగూడెం క్రైం, మే 26(వార్త వేధిక సూర్య) :**

జిల్లా ఎస్పీ కార్యాలయం నందు మంగళవారం నేర సమీక్ష సమావేశం కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని రహదారులపై, పెట్రోలింగ్, గస్తీ ఇతర విధులను నిర్వహించు అధికారులు మరియు సిబ్బంది వేసవికాలంలో ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందడానికి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. విధులు నిర్వహించు సిబ్బంది సమ్మర్ కిట్లను క్యారీ చేయాలని డిహైడ్రేషన్కు గురికాకుండా తరచుగా మంచినీటిని తీసుకుంటూ ఉండాలని ప్రజా సేవతో పాటు ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్త వహించాలి అని సూచనలు చేశారు. అదేవిధంగా రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకునే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భద్రత ఏర్పాట్లును చూడాలని, పశువుల అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్టుల వద్ద గస్తీ పెంచాలని సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకుని సమగ్ర దర్యాప్తు చేసి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు.ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి,కరుణాకర్, ప్రతాప్, ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# వీబీజీరామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి



**దుమ్ముగూడెం,మే 26 (వార్త వేధిక సూర్య) :**

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన వీబీ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, ఉపాధి కార్మికులను రెండు సార్లు ఫోటోలు తీసే పద్ధతి రద్దు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు.వైఎస్ఆర్ భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం 4వ మండల మహాసభ మర్మం చంద్రయ్య అధ్యక్షతన జరిగింది, ఈ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాల్లో మంచినీరు, టెంట్లు,మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.200రోజుల పని,600 రూపాయల వేతనం ఇవ్వాలని కోరారు.కొలతల పద్ధతితో ఉపాధి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బందెల చంటి మాట్లాడుతూ ఉపాధి కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేదింపులు, దాడులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ కార్మికులకు, ఉపాధి కార్మికులకు, పోడు సాగుదారులకు అండగా తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, చిలకమ్మ,జిల్లా కమిటీ సభ్యురాలు రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు సోయం వీర్రాజు, మహేందర్, అర్జున్,పర్శిక నర్సింహారావు,కొర్స నాగరాజు,అపక రంగయ్య,సోయం క్రిష్ణమూర్తి,గట్టుపల్లి వెంకటేశ్వర్లు, కల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి : సీపీఎం డిమాండ్

**సారపాక, మే 26 (వార్త వేధిక సూర్య) :**

పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సారపాక బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం నిరసన ఆందోళన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై నిరంతరం భారాలు మోపుతోందని విమర్శించారు. మతాలు, కులాల పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ నిత్యావసర వస్తువుల ధరలను అమాంతం పెంచుతోందన్నారు.

సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్కే అబిదా, భయ్యా రాము, గుంటుక కృష్ణ, పాండవుల రామనాథం, కనకం వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కు అవమానం

## -భగ్గుమన్న దళిత సంఘాలు

**అశ్వాపురం, మే 26(వార్త వేధిక సూర్య) :**



అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్రతిష్ఠించిన అంబేద్కర్ విగ్రహం రాత్రికి రాత్రి మండల అధికారులు తొలగించి, చెత్తలో వేయడాన్ని నిరసిస్తూ దళిత సంఘాలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు నిరసన చేపట్టారు.ఇసంపల్లి కృష్ణ మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి దిశా నిర్దేశం చేశారని 85 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భారత పౌరులుగా సంపూర్ణ అవకాశాలు, హక్కులు కల్పించారని అంతటి మహానుభావుడి విగ్రహాన్ని తొలగించి అంబేద్కర్ గౌరవాన్నిను తగ్గించాలని చూడడం అవివేకం అన్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జీర్ణించుకోలేని కొందరు అధికార పార్టీతో కలిసి అధికారులను మధ్యన పెట్టి ఈ ఘాతుగానికి పాల్పడడం దారుణం అని అన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తే పోటా పోటీగా మిగతా విగ్రహాలను కూడా ఏర్పాటు చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. మేము ఎవరికీ వ్యతిరేకం కాదని, అందరినీ గౌరవించే సంస్కృతి మాది అని, అంబేద్కర్ను అవమానిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు

# భూసార పరిరక్షణే ధ్యేయం

## దమ్మపేటలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, మే26,(వార్త వేధిక సూర్య ) :**



రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ స్పష్టం చేశారు.

అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండల హెడ్‌క్వార్టర్స్‌లో వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై, ఆయన చేతుల మీదుగా రైతులకు రాయితీపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో పచ్చిరొట్ట పంటలు ఎంతో దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ,ఏఈఓస్ వ్యవసాయశాఖ అధికారులు, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవిరాంబాబు, సొసైటీ ఉపాధ్యక్షులు కట్టం యర్రప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్, రావు గంగాధర్ రావు,మందలపల్లి సర్పంచ్ గుజ్జులశ్రీనివాసరావు ,బొల్లికొండ నాగేశ్వరరావు,చిన్నశెట్టి సత్యనారాయణ గారు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణం కాలుష్యం పై రైతులకు అవగాహన



**మోత్కూరు, మే 26 (వార్త వేదిక సూర్య ):** వరి కొయ్యలు దహనం చేయడం వల్ల ఏర్పడే పర్యావరణ కాలుష్యం, నేల సార నష్టం, ఆరోగ్య సమస్యలపై మండలంలోని దత్తప్పగూడెంలో మంగళవారం రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి, ఏఈఓ సింహప్రసాద్ లు మాట్లాడుతూ రైతులు వరి గడ్డిని కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులు అనుసరించాలన్నారు. ఈ వరి కొయ్యలు దహనం చేయడం వల్ల గాలి కాలుష్యం పెరగడంతో పాటు నేలలోని సేంద్రియ పదార్థాలు సూక్ష్మజీవులు నశించి భూమి సారవంతత తగ్గుతుందని వివరించారు. వరి నేలలో కలపడం పశువుల మేతకు వినియోగించడం, కంపోర్టు తయారీ వంటి పద్ధతిను రైతులు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగని రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించడంలో మంత్రి ఎంపీ విఫలం



**మోత్కూరు మే 26 (వార్త వేదిక సూర్య ):** మండలంలోని 10 గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలును. పూర్తిస్థాయిలో చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని భాజపా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన పాలడుగులో విలేకరులతో మాట్లాడుతూ ఐకెపి సెంటర్లలో ధాన్యం కుప్పలు తెప్పలుగా పోసి ఉన్నాయని ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయించడంలో జిల్లా మంత్రి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పూర్తిగా విఫ్లమయ్యారని ఆరోపించారు. ఒక బస్తాకు సగటున 3.2 కేజీల కటింగ్ పేరుతో రైతులను దోచుకుంటున్నారని... క్వింటాకు 7.5 ఏది ల వరకు నష్టం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే రైతుబిడ్డ అని చెప్పుకుంటున్న రైతుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎద్దులు పండించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు

## మోత్కూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని ఎంపీ కృష్ణయ్య వినతి



**మోత్కూరు, మే 26 (వార్త వేదిక సూర్య):** మోత్కూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని. డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు మోత్కూరు కు వచ్చిన రాజ్యసభ సభ్యులు (ఎంపీ), బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మోత్కూరులో కేంద్రీయ విద్యాలయం లేక ఈ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఈ విద్యాలయం ఏర్పాటు చేసినట్లయితే మోత్కూరుతో పాటు గుండాల, ఆత్మకూరు( ఎం), అడ్డగూడూరు, మోటకొండూరు, నార్కట్ పల్లి మండలాల విద్యార్థులకు, మంచి సౌకర్యం ఉంటుందని తెలియ జేయగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు బయ్యని రాజు,చౌగొని సత్యం గౌడ్, అవిశెట్టి, అవిలిమల్లు,తండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి అరటి పండ్లతో అలంకరణ



**మోత్కూరు, మే 26 ( వార్తా వేదిక సూర్య)** స్థానిక పెద్దమ్మతల్లి ఆలయంలో అరటి పండ్లతో హనుమాన్ అలంకరణను నిర్వహించినట్లు ఆ ఆలయ అర్చకులు పారునంది లక్ష్మణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం స్థానిక వ్యాపారి బీసు సతీష్ సునీత సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

**- ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్**




**మోత్కూరు, మే 26 (వార్త వేదిక సూర్య):** బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ రిజర్వేషన్లపై అమలవుతున్న క్రిమిలేయర్ నిబంధనను వెంటనే ఎత్తివేయాలని రాజ్యసభ సభ్యులు (ఎంపీ) బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరులో విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం స్థానిక మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ నిర్వహించిన బీసీ ఉద్యోగుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెడతామని తెలిపారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వడంలో ఎలాంటి చట్టపరమైన, రాజ్యాంగపరమైన న్యాయపరమైన అడ్డంకులు లేవని స్పష్టం చేశారు. మండల్ కమిషన్‌తో పాటు నాచియప్పన్ పార్లమెంటరీ కమిటీ కూడా బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసిందన్నారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసులో సుప్రీంకోర్టు కూడా జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అన్ని వర్గాల నుంచి బలమైన సిఫార్సులు ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. విద్యా,ఉద్యోగ నియామకాలలో బీసీ రిజర్వేషన్లపై మాత్రమే క్రిమిలేయర్ నిబంధన విధించడం వివక్షకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, మహిళలు, ఎన్‌సీసీ వంటి ఇతర రిజర్వేషన్ వర్గాలకు లేని క్రిమిలేయర్ నిబంధనను కేవలం బీసీలకే ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. రిజర్వేషన్ల ఉద్దేశ్యం కేవలం ఆర్థికాభివృద్ధి కాదని, పాలనలో బీసీలకు భాగస్వామ్యం కల్పించడం సామాజిక హోదాను పెంచడం కూడా ప్రధాన లక్ష్యమని నపేర్కొన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ప్రత్యేక బిసి మంత్రి శాఖను ఏర్పాటు చేసి, 2 కోట్ల రూపాయలతో పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగ , రిజర్వేషన్లు 25 శాతం నుంచి 50% వరకు పెంచాలని, పారిశ్రామిక రంగంలో 50% కోట ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాలు కూడా ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని , ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ప్రవేశ పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగులను వెంటనే భర్తీ చేయాలని కృష్ణయ్య కోరారు దేశంలో 56 శాతం ఉన్న బీసీలకు స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు దాటిన విద్య వైద్య, చట్టసభలలో సముచిత స్థానం లేకపోవడం దురదృష్టకరమన్నారు. దేశ రాజధానిలో 100 మంది ఐఏసీలు హోదాలో ,సెక్రటరీలు ఉన్నారని, అందులో బీసీ ఉద్యోగులు కేవలం ముగ్గురే ఉన్నారని దీనిని బట్టి బీసీలు ఏ స్థాయిలో ఉన్నారో అర్థమవుతుందన్నారు. అనేక ఉద్యమాలతో సాధించుకున్న ఫీజు రీయంబర్స్ మెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఉద్యమ పోరాటంలో భాగంగానే రాష్ట్రంలో అనేక గురుకుల పాఠశాలను సాధించామని, ఈ గురుకులాలలో అనేకమంది చదువుకొని స్థిరపడ్డారని పేర్కొన్నారు రాష్ట్ర మంత్రివర్గంలో 18 మంది మంత్రులుంటే కేవలం ముగ్గురే బిసి మంత్రులు ఉన్నారని, జనాభా దమాషా ప్రకారం 9 మంది మంత్రులు ఉండాలని ఇక్కడ కూడా వివక్ష జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ల చైర్మన్ల విషయంలో కూడా అగ్రవర్ణాలకే ముఖ్యమంత్రి పదవులు కట్టబెట్టారని, బీసీలకు సరైన కార్పొరేషన్ పదవులు ఇవ్వలేదని మండిపడ్డారు. 76 ఏళ్ల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ జాతీయ కమిషన్, రాజ్యాంగబద్ధత, జనగణన, ఏబిసిడి వర్గీకరణ బలమైన నిర్మాణాలను చేపట్టారని ప్రధాని పనితీరు పట్ల అభినందించారు. బీసీలకు రిజర్వేషన్లపై క్రిమిలేయర్ ఎత్తివేయాలని డిమాండ్లపై ఆగస్టు మొదటి వారంలో ఢిల్లీలో ధర్నా చేపట్టనున్నట్లు కృష్ణయ్య తెలిపారు. ఈ ధర్నాకు బీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ ఉద్యోగుల సంఘం మండల నాయకుడు, లైన్ మెన్ కూరాకుల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు కోడెపాక కుమారస్వామి, ముత్యం వెంకన్న, సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లె గోర్ల మోదీ రాందేవ్ యాదవ్, బ్రహ్మేంద్రరావు, మోత్కూరు ఏడి బాలు నాయక్, బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సింహ్మా, విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు సురేష్ సంగం వెంకటేశ్వర్లు, పురుగుల శ్రీనివాస్, పులకరపు శేఖర్, శాఖపురం అనిల్ కుమార్ కళాకారులు రామలింగం, డప్పు స్వామి, ఎడ్ల మహాలింగం,నరేష్ ముదిరాజ్ ,అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారుడు రామలింగం ఆధ్వర్యంలో ఆటపాటలు ఆకట్టుకున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**మోత్కూరు, మే 26 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన బోధన ఉంటుందని మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన అత్యుత్తమ విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల పన్నాల శ్రీ విద్య శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాసరెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త ,అల్లాడి సోమేశ్వర్ ఉపాధ్యాయులు టి.అంజయ్య , ఇ.రాంప్రసాద్ ,సుధీర్ కుమార్ ,డి మంజుల,ఏ.వెంకటాచారి,జె.ప్రవీణ్ డి.స్వప్న,,జె.రవికుమార్ , ఆర్.వెంకటాచారి,, మర్రి జయశ్రీ టి. ఉప్పలయ్య, ఎం వెంకటేశ్వర్లు, ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 108 పైలెట్లు అంబులెన్స్ వాహనాలను జాగ్రత్తగా నడపాలి



**యాదాద్రి భువనగిరి, మే 26 (వార్త వేదిక సూర్య ):** 108 పైలెట్లు అంబులెన్స్ వాహనాలను జాగ్రత్తగా నడపాలని 108 జిల్లా మేనేజర్ మహేష్ కోరారు. మంగళవారం 108 పైలెట్ల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని 108 జిల్లా కార్యాలయంలో తమ పైలెట్లతో కేక్ కట్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 108 పైలెట్లు లాదినేని సోమేశ్వర్, నరేష్, ఏలేందర్, విజయ్, వెంకటేష్, విశ్వం తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో పద్మశాలి సత్ర భవన నిర్మాణానికి విరాళం




**ఆత్మకూరు (ఎం), మే 26, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అయోధ్యలో పద్మశాలి సత్ర భవన నిర్మాణానికి 150000 రూపాయలు విరాళం అందజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు కి ఆత్మకూరు శివ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు , ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ , కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు . చిక్క వెంకటేశ్వర్లు స్ఫూర్తితో ప్రతి పద్మశాలి సోదరులు తమ తోచినంత విరాళాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు . సాక్షాత్తు శ్రీరామచంద్ర మూర్తి కొలువైన పరమ పవిత్రమైన అయోధ్యలో పద్మశాలి సత్ర నిర్మాణానికి 2 .05 ఎకరాలు కొనుగోలు చేసిన విషయం పద్మశాలి కులబంధువులకు తెలిసిన విషయమే అని కావున మన వంతు సహాయం చేద్దాం సీతారామచంద్ర స్వామి వారి కృపకి పాత్రులం అయిదామని కోరారు .

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూరు (ఎం), మే 26, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కూరెళ్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎరుకల బుచ్చయ్య కుటుంబాన్ని పరామర్శిస్తూ వారి కుటుంబానికి మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య 5000 రూపాయలు, బిఆర్ఎస్ మండల నాయకులు బచ్చు రాధా కిషన్ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డశీ ముత్తమ్మ ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ వార్డ్ మెంబర్లు కోర కొప్పుల మహేష్ వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ మాజీ సర్పంచ్ ఉప్పల నరసింహ నాయకులు మోతే యాదగిరి రెడ్డి దొంతర బోయిన వెంకటయ్య సుదగాని మల్లేష్ గౌడ్ బూరుగు భాష గౌడ్ నార్కట్పల్లి మచ్చ గిరి ఉప్పల నవీన్ ఎరుకల సోమయ్య ఎరుకల రవి ఎరుకల పాపయ్య తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఎరుకల బాల నరసయ్య బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు బోయిన మత్యగిరి ఎరుకల లక్ష్మీనరసు ఎరుకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో స్వరూప మృతి



**మహేశ్వరం మే 26 వార్త వేదిక సూర్య** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో , తేదీ:24.05.2026 నాడు సాయంత్రం సుమారు 07:15 గంటల సమయంలో నేదునూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అనెగౌని సదానంద్ గౌడ్ నడుపుతున్న ఆటో నెం. ౘా22౭ా0934 లో ప్రయాణిస్తున్న ఉన్ని స్వరూప, ఉన్ని మాన్విక్, యాదమ్మ తదితరులు కందుకూర్ ఎక్స్ రోడ్ మార్కెట్ నుండి తిరిగి నేదునూర్ గ్రామానికి వెళ్తుండగా, నేదునూర్ గేట్ సమీపంలోని మయూరి వెంచర్ వద్ద రోడ్డుపై ఎదురుగా పార్క్ చేసి ఉన్న హెచ్డిడి బిఎస్ఎన్ఎల్ కేబుల్ తవ్వే యంత్రాన్ని తప్పించబోయి, ఆటో అదుపుతప్పి ఆ యంత్రాన్ని ఢీకొట్టినది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ప్రయాణికులకు గాయాలు అయినవి తీవ్రంగా గాయపడిన ఉన్ని స్వరూప ని వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం సెవెన్ స్టార్ హాస్పిటల్, అనంతరం మెరుగైన చికిత్స కోసం మహోనియా హాస్పిటల్, మన్నెగూడకు తరలించగా, స్వరూప చికిత్స పొందుతూ ఈ రోజు అనగా తేది:26.05.2026 నాడు ఉదయం సుమారు 08:11 గంటలకు మృతి చెందినది ఈ మేరకు మృతురాలి భర్త ఉన్ని వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ అనెగౌని సదానంద్ గౌడ్ పై నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైనందుకు, అలాగే రోడ్డుపై ఎటువంటి హెచ్చరిక బోర్డులు, సూచికలు లేదా భద్రతా చర్యలు లేకుండా హెచ్డీడ్ బిఎస్ఎన్ఎల్ కేబుల్ తవ్వే యంత్రాన్ని పార్క్ చేసిన సంబంధిత కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసి ఎస్సై బి. పరమేష్, కేసు నమోదు చేసి , దర్యాప్తు చేస్తున్నారు .

యాదాద్రి భువనగిరి
సంపుటి : 2 సంచిక : 7
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
బుధవారం,
మే 27, 2026

# గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శంకరమ్మ



**మోత్కూరు, మే 26 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను మంగళవారం హైదరాబాద్ లో ఆయన కార్యాలయంలో రాష్ట్ర బీసీ మహిళ కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించినట్లు శంకరమ్మ తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



**మోత్కూరు, మే 26 (వార్త వేదిక సూర్య):** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ జ్యోత్స్నమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని పాటిమట్ల అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలలపై కిశోర బాలిక తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 అబ్బాయిలకు 21 సంవత్సరాలలోపు వివాహాలు చేయొద్దని నిబంధనలు ఉన్నాయని , ఈ నిబంధనలు ఉ ల్లంఘిస్తే శిక్షార్హులైవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎం పుష్పలత , కిశోర బాలికలు తల్లులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యకు ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, మే 26 ( వార్త వేదిక సూర్య):** రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మంగళవారం మోత్కూరుకు వచ్చిన సందర్భంగా స్థానిక బీసీ సంఘం నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అవిశెట్టి అవిలిమల్లు,బయ్యని రాజు, పోచం సోమయ్య, కలిమెల నర్సయ్య చౌగోని సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# 64 డివిజన్‌లో ఆరోగ్యశ్రీ కార్డ్‌ల పంపిణీ





**మహేశ్వరం మే 26 వార్త వేదిక సూర్య :** రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం పహాడీ షరీఫ్ 64 డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ యూసుఫ్ ఖాద్రీ,ఆధ్వర్యంలో హెల్త్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్‌ల,పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి,పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం భారంగా మారకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డుల ద్వారా ఉచిత వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తోందని అన్నార అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్జల్,భూపాల్ రెడ్డి, ఫాజిల్ ఖాద్రీ, భాను,వసీం, రజనీకాంత్ గౌడ్,నిసార్ హసన్,ఒమర్,హబీబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

**వలిగొండ: మే 26 ( వార్తావేదిక సూర్య)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలో మహిళా వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల విద్యా ప్రాధాన్యత, చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.అందరూ కలిసి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు తమ వంతు కృషి చేస్తామని సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల తహశీల్దార్ దశరథ నాయక్ ,ఐసిడిఎస్ రామన్నపేట ప్రాజెక్టు సిడిపిఓ వెంకటరమణ,వలిగొండ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి , అంగన్వాడి సూపర్వైజర్ ధనమ్మ, పారిజాత, పురోహితులు నందిబట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి, ఆంజనేయులు, నందిబట్ల శ్రీకర్, ఏపీఎం అంజయ్య, అంగన్వాడి టీచర్లు తదితరులు హాజరయ్యారు.



# దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



**మోత్కూరు, మే 26 (, వార్తా వేదిక సూర్య) :** వర్షాకాల సీజన్ ప్రారంభం అవుతుండటంతో మండలంలోని ధాన్యం కొనుగోళ్ల పక్రియ వేగవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి దాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తక్కువ ధరకు దాన్యాన్ని అమ్ముకోని నష్టపోకుండా ఉండాలనే ఉద్యేశ్యంతో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ, నిర్వహణ లోపం అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. లారీల కొరత తేమ తాలు శాతం ఎక్కువగా ఉందని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తీసిన తరుగు కంటే అదనంగా క్వింటాలుకు 4 నుండి 5 కేజీలు తరుగుపేరుతో మిల్లర్ల దోపిడీతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభి ంచినప్పటికీ, కాంటాలు వేయడంలో కాలయాపన చేయడంతో దాన్యం రాశులు పేరుకుపోయాయని, కాంటాలు వేసిన దాన్యం మిల్లుల వద్ద దిగుమతులు కాకపోవడంతో

రోజుల తరబడి రైతులు వేచి చూడవలసి వస్తుందని అన్నారు. రోహిణి కార్తీ ప్రవేశంచడంతో దున్నకాలు ప్రారంభించాలని రైతులు ఆందోళన చెందుతున్నారని, దాన్యం అమ్ముడు తోకపోవడంతో పాటు , పంటసాగుకు పెట్టుబడులు లేక, రైతులు దిక్కులు చూసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వర్షాకాలం సమీపిస్తునందున దాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శాంతిభద్రతల కై పీస్ కమిటీలు ఏర్పాటు చేయాలి

**- రాష్ట్ర కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు**



**మోత్కూరు మే 26, (వార్త వేదిక సూర్య ):** ఇటీవల తెలంగాణ రాష్ట్ర డిజిపి గా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను మంగళవారం హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డిజిపి ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో సిసి ఫుటేజ్ ల నిర్వహణ, ఫ్రెండ్లీ పోలీసింగ్ తో శాంతి భద్రతలు అదుపులోకి రావడం అభినందనీయమన్నారు. అనంతరం డా.వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ నెంబర్ వన్ గా నిలవడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో సంఘవిద్రోహ శక్తుల నివారణకు అన్ని గ్రామాలు,పట్టణాల్లో నేరాల నియంత్రణ కోసం వివిధ వర్గాల ప్రజలతో శాంతి కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీల ద్వారా నేరాలపై ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించాలన్నారు. నేరాలను అరికట్టే విధంగా పోలీస్ వ్యవస్థను తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వర్రే వెంకటేశ్వర్లు డిజిపి ఆనంద్ ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**